జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 16, అక్టోబర్ 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం


- పాఠ్యప్రణాళిక ప్రక్షాళన
- స్కిల్ సెన్సస్‌కు ఈ నెలాఖరు గడువు
- మంగళగిరిలో జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కుకు ప్రణాళికలు సిద్ధం చేయండి
- స్కిల్ డెవలప్‌మెంట్ సమీక్షలో రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్

## ఐటిఐ, పాలిటెక్నిక్ చదివిన ప్రతిఒక్కరికీ ఉద్యోగం



8 లో



# నిద్రపోతున్న నాలుగో సింహం!




"రాష్ట్రంలో పోలీసులు పనిచేస్తున్నారా? లేదా? నిందితులు కోర్టులో లొంగిపోయేవరకూ అరెస్టు చేయకుండా కాలక్షేపం చేస్తున్నారా? నిందితుడి జాడ లాయర్లకు తెలిసినప్పుడు, విస్తృతమైన యంత్రాంగం ఉన్న పోలీసులకు తెలియదా? ఒక పిన్నెల్లి,అప్పిరెడ్డి.. ఇంకో విజయపాల్.. లేటెస్టుగా పానుగంటి చైతన్య.. వీరంతా బయటకు రావడానికి కారణం పోలీసుల ఘనత అనుకుంటే తప్పులో కాలేసినట్లే. వారంతట వారు దయతలచి వచ్చి లొంగిపోవడమో.. లేదా కోర్టుకు వెళ్లి బెయిల్ తెచ్చుకోవడమో జరుగుతోంది తప్ప, అందులో పోలీసుల గొప్పతనమేమీ లేదు.

- పోలీసులు నాలుగు రాష్ట్రాలు తిరిగినా కనిపించని పానుగంటి చైతన్య
- ఎన్టీఆర్ భవన్‌పై దాడి కేసులో తొలి ముద్దాయి చైతన్య
- ఫలితాల రోజునే గుంటూరు నుంచి పరారీ
- తాజాగా లాయర్లతో కోర్టుకు వచ్చి లొంగుబాటు
- విజయపాల్, అప్పిరెడ్డిని పట్టుకోలేని అసమర్థత
- అంతకుముందు పిన్నెల్లి అరెస్టులోనూ అదే వైఫల్యం
- విజయపాల్‌కు సొంత శాఖలోనే వార్తాహరులు
- కోర్టుకెళ్లేంతవరకూ కళ్లప్పగించి చూస్తున్న వైనం
- చైతన్య లొంగిపోతే తప్ప పట్టుకోలేని అసమర్థత
- ఏబీని చీటర్ అని పోస్టు పెట్టిన అధికారికి గోదావరిలో పోస్టింగ్
- బాబును అర్ధరాత్రి నడిపించిన అధికారికి అమలాపురంలో కీలక బాధ్యత
- బోండా ఉమ, జత్వానీ కుటుంబాన్ని వేధించిన అధికారికి గుంటూరు జిల్లాలో పోస్టింగ్
- నిఘా నిద్రపోతోందా? పోస్టింగుల సమయంలో నివేదికలు ఇవ్వదా?
- సోషల్‌మీడియాలో నిప్పులు కక్కుతున్న తమ్ముళ్లు

(మార్తి సుబ్రహ్మణ్యం)

"కనిపించే మూడు సింహాలు నీతికి న్యాయానికి ధర్మానికి ప్రతిరూపాలైతే.. కనిపించని నాలుగో సింహమేరా పోలీస్" - ఇది పోలీసుల పనితనమేమిటో తెలియచేసే సాయికుమార్ సినిమాలోని, ఒక భావోద్వేగ డైలాగ్.

అయితే.. ఏపీలో ఇప్పుడు దీనికి కొద్దిగా రివర్సులో జరుగుతోందన్నది, టీడీపీ సోషల్‌మీడియా సైనికుల విమర్శ. అవును.. నాలుగో సింహం కనిపించడం లేదు. బహుశా నిద్ర పోతున్నట్లుంది. అంటూ టీడీపీ ఆఫీసు ధ్వంసం చేసిన కేసులో మొదటి ముద్దాయి అయిన పానుగంటి చైతన్య తప్పించుకుని, తాజాగా కోర్టులో లొంగిపోయిన తీరును దృష్టిలో పెట్టుకుని వ్యంగ్యాస్త్రాలు రువ్వుతున్నారు.

రాష్ట్రంలో పోలీసులు పనిచేస్తున్నారా? లేదా? నిందితులు కోర్టులో లొంగిపోయేవరకూ అరెస్టు చేయకుండా కాలక్షేపం చేస్తున్నారా? నిందితుడి జాడ లాయర్లకు తెలిసినప్పుడు, విస్తృతమైన యంత్రాంగం ఉన్న పోలీసులకు తెలియదా? ఒక పిన్నెల్లి,అప్పిరెడ్డి.. ఇంకో విజయపాల్.. లేటెస్టుగా పానుగంటి చైతన్య.. వీరంతా బయటకు రావడానికి కారణం పోలీసుల ఘనత అనుకుంటే తప్పులో కాలేసినట్లే. వారంతట వారు దయతలచి వచ్చి లొంగి పోవడమో.. లేదా కోర్టుకు వెళ్లి బెయిల్ తెచ్చుకోవడమో జరుగుతోంది తప్ప, అందులో పోలీసుల గొప్పతనమేమీ లేదు.

వాళ్లే కాదు. టీడీపీ ఆఫీసుపై దాడిచేసిన మూకలు.. హైకోర్టు జడ్జిలపై దారుణమైన పోస్టింగులు పెట్టిన వైసీపీ సోషల్‌మీడియా బ్యాచ్‌లో, చాలామంది ఇప్పటిదాకా అయిపు మిగతా.. 2లో

## వీఎల్ఎఫ్ రావడం గర్వకారణం

- దేశం ఉంటేనే మనం ఉంటాం
- ఎన్నికలప్పుడు మాత్రమే పార్టీలు, రాజకీయాలు
- రామలింగేశ్వర స్వామి ఆలయానికి వచ్చేవారిని అనుమతించాలని విజ్ఞప్తి చేస్తున్నా
- వికారాబాద్ పూడూర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

వికారాబాద్,మహానాడు:

దేశ రక్షణలో తెలంగాణ రాష్ట్రం మరో కీలక అడుగు ముందుకు వేయబోతోంది. దేశ రక్షణకు సంబంధించి కీలకమైన డిఫెన్స్,ఎన్.ఎఫ్.సీ లాంటి కేంద్రాలకు హైదరాబాద్ గుర్తింపు పొందింది. కొందరు వీఎల్ఎఫ్ ను వివాదం చేసే ప్రయత్నం చేస్తున్నారు.

వీఎల్ఎఫ్ తో ప్రజలకు అన్యాయం జరుగుతుందని అపోహలు కలిగించే ప్రయత్నం చేస్తున్నారు. తమిళనాడులోనూ 1990లో ఇలాంటిదే ప్రారంభించారు. అక్కడి ప్రజలకు ఎలాంటి నష్టం జరగలేదు. దేశంలో రెండో వీఎల్ఎఫ్ మన ప్రాంతంలో రావడం గర్వకారణం. ఈ ప్రాజెక్టు ప్రాధాన్యతను తెలంగాణ సమాజం గుర్తించాలి. వివాదాలకు తెరలేపుతున్నవారు దేశ రక్షణ గురించి ఆలోచన చేయాలి. దేశం ఉంటేనే మనం ఉంటాం. మనం ఉంటేనే



మన ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. దేశ రక్షణ కోసం ఏర్పాటు చేసే ప్రాజెక్టులను కూడా రాజకీయాల కోసం వివాదం చేసేవారికి కనువిప్పు కలగాలి.

2017లోనే భూ బదలాయింపు, నిధుల కేటాయింపు లాంటి పూర్తి నిర్ణయాలన్నీ గత ప్రభుత్వ హయాంలోనే జరిగాయి. ప్రాజెక్టును ప్రారంభించాలని రాజ్ నాథ్ సింగ్ అడగగానే మేం కొనసాగించాం. దేశ రక్షణ విషయంలో రాజీ పడొద్దనే మిగతా.. 2లో

## మద్యంపై 2 శాతం సెస్

**నేటి నుంచి కొత్త వైన్ షాపులు ప్రారంభం**

**ఎమ్మార్పీ ధరల్లో చిల్లర లేకుండా రౌండ్ ఫిగర్**

అమరావతి,మహానాడు:

నేటి నుంచి కొత్త వైన్ షాపులు ప్రారంభం కానున్న నేపథ్యంలో మద్యంపై 2 శాతం సెస్ విధిస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. దీని ద్వారా వచ్చిన ఆదాయాన్ని డ్రగ్స్ నియంత్రణ, రిహాబిలిటేషన్ సెంటర్లకు వినియోగిస్తామని ప్రభుత్వం తెలిపింది.



ప్రివిలేజ్ ఫీజు కింద చిల్లర కాకుండా తదుపరి రూ. 10కి పెంచేలా ప్రభుత్వం సవరణ చేసింది. అంటే... మద్యం బాటిల్ ఎమ్మార్పీ ధర రూ. 150.50గా ఉంటే... దాన్ని రూ. 160 చేసేలా అదనపు ప్రివిలేజ్ ఫీజు ఉంటుంది.




## బాబుకి ఈడీ క్లీన్ చిట్

- స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో బాబు అరెస్టు అక్రమమని తేల్చిన ఈడీ
- స్కిల్ అరెస్టుతో తేలిన లోకేష్ నాయకత్వ ప్రతిభ
- అటు న్యాయవాదులతో చర్చలు
- ఇటు తనకు సంఘీభావం చెప్పేందుకు వచ్చిన నేతలతో మంతనాలు
- కుటుంబానికి-పార్టీకి పెద్దదిక్కుగా లోకేష్
- తనను పరామర్శించేందుకు వచ్చిన వారికి ట్కధై ర్యం చెప్పిన భువనేశ్వరి

(సుబ్బు)

ఆంధ్రప్రదేశ్ స్టేట్‌స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కుంభకోణంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ క్లీన్ చిట్ ఇచ్చింది. ఈ పరిణామం 2023లో ఆంధ్రప్రదేశ్ పోలీసులు చేసిన వాదనలకు విరుద్ధంగా ఉంది. ఇది వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో చంద్రబాబు అరెస్టుకు దారితీసింది. ఆ అరెస్టే ఐదేళ్ల జగన్ ప్రభుత్వ పతనానికి, జనసేనతో బంధానికి కారణమయింది.

రాష్ట్రంలో స్కిల్ డెవలప్‌మెంట్ మరియు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌ను ప్రోత్సహించడానికి ఉద్దేశించిన పథకం APSSDC సీమెన్స్ ప్రాజెక్ట్ నుండి నిధుల దుర్వినియోగంలో చంద్రబాబు ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు వచ్చాయి. అయితే, ఈడీ దర్యాప్తులో చంద్రబాబుకు, కేసుకు ప్రధానమైన నిధుల మళ్లింపుకు మధ్య ఎలాంటి సంబంధం లేదని తేలింది. డైరెక్టరేట్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, మిగతా.. 2లో



## సజ్జలపై లుక్ అవుట్ నోటీసు జారీ

- ఢిల్లీ ఎయిర్‌పోర్టులో అడ్డుకున్న ఇమ్మిగ్రేషన్ అధికారులు

ఢిల్లీ,మహానాడు:

నటి జెత్వానీపై వేధింపుల కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ మాజీ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిపై లుక్ అవుట్ నోటీసు జారీ అయింది. దీంతో ఆయనను ఢిల్లీ విమానాశ్రయంలో ఇమిగ్రేషన్ అధికారులు అడ్డుకున్నారు. ఈ విషయాన్ని డీజీపీ ద్వారకా తిరుమలరావు కూడా మీడియాతో మాట్లాడుతూ ధృవీకరించారు. ఆ కేసును గుంటూరు జిల్లా ఎస్పీ చూస్తున్నారని వెల్లడించారు.

కాగా తనను అధికారులు అడ్డుకోవడంపై సజ్జల అసహనం వ్యక్తం చేశారట. తాను ఇప్పుడే విదేశాల నుంచి వచ్చానని వారికి మిగతా.. 2లో

## తెలంగాణలో పత్తి రైతుకు మద్దతు ధర కేవలం రూ.5 వేలేనా?

- కష్టించి పండించినా కొనుగోళ్లు చేయరా?
- గురుకులాలు శాశ్వతంగా మూసివేసే కుట్ర
- రేవంత్‌రెడ్డి సర్కారుపై 'ఎక్స్' వేదికగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్వీట్



హైదరాబాద్,మహానాడు:

బడా భాయ్ రాష్ట్రంలో పత్తి రైతుకు పట్టాభిషేకం. చోటా భాయ్ పాలనలో మాత్రం పత్తి రైతు చిత్తు. గుజరాత్ లో మద్దతు ధరకు మించి రూ.8,257 రేటు. మరి తెలంగాణలో పత్తి రైతుకు కేవలం రూ.5 వేలేనా ? మార్కెట్ కు దిగుబడి వచ్చినా సీసీఐ కేంద్రాలెక్కడ ? ఇందిరమ్మ రాజ్యమని దళారుల రాజ్యం తెస్తారా ? మిగతా.. 2లో




**07**

**జోగి రమేష్ అండతో భూముల కబ్జా!**



**03**

**గురుకులాలకు తాళం వేస్తే కఠిన చర్యలు**




**03**

**కొనేవారు లేదు.. అమ్మేవాళ్లు గోళ్లు గిల్లుకుంటున్నారు**

## క్యాట్‌లో ఐఏఎస్‌లకు చుక్కెదురు

- ఐఏఎస్‌ల వాదన త్రోసిపుచ్చిన క్యాట్
- ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేసినప్పుడు ఎందుకు స్పందించలేదు?
- ధిక్కరణ పిటిషన్ ఎందుకు దాఖలు చేయలేదు?
- ఏపీలో వరద బాధితులకు సేవచేయాలని లేదా?
- ఐఏఎస్ అధికారులకు క్యాట్ ప్రశ్నలు
- ఎవరి రాష్ట్రాలకు వారు వెళ్లాల్సిందేనని ఆదేశం




హైదరాబాద్,మహానాడు:

క్యాట్‌కు వెళ్లిన ఆ ఐఏఎస్‌ల పోరాటం ఫలించలేదు. ప్రస్తుతం విధులు నిర్వర్తించే చోటే కొనసాగించేలా ఉత్తర్వులు మిగతా.. 2లో

## గుంటూరు ప్రజలకు పెమ్మసాని దసరా కానుక

- శంకర్ విలాస్ వంతెన 4 లైన్లగా విస్తరణ
- ఆర్వోబీ నిర్మాణానికి రూ.98 కోట్లు మంజూరు
- పెమ్మసాని తొలి ప్రతిపాదనకు నితిన్ గట్కరి ఆమోదముద్ర
- ఎక్స్ వేదికగా ప్రకటించిన కేంద్ర మంత్రి



5 లో

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 16, అక్టోబర్ 2024 ||



## వీఎల్ఎఫ్ రావడం గర్వకారణం

మొదటి పేజీ తరువాయి..

పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించా. పర్యావరణ ప్రేమికులకు నేను ఒకటే చెబు తున్నా. దేశం, దేశ ప్రజలు సురక్షితంగా ఉంటేనే పర్యావరణ రక్షణ గురించి ఆలోచించగలం. దేశ భద్రతకు సంబంధించిన ప్రాజెక్ట్ ను వివాదాస్పదం చేయడం సమంజసం కాదు. ఎన్నికలప్పుడు మాత్రమే పార్టీలు, రాజకీయాలు. దేశ రక్షణ విషయంలో కలిసికట్టుగా ముందుకెళ్లాలి.

వీఎల్ఎఫ్‌ను ముందుకు తీసుకెళ్లేందుకు మా ప్రభుత్వం పూర్తి మద్దతుగా ఉంటుంది. ఇక్కడ ఉన్న రామలింగేశ్వర స్వామి ఆలయానికి వచ్చేవారిని అనుమతించాలని, కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ కి విజ్ఞప్తి చేస్తున్నా. ఆలయానికి ఇబ్బందులు కలిగించొద్దని కోరుతున్నా.

ప్రజల సెంటిమెంట్, విశ్వాసాన్ని గౌరవించి ఆలయానికి వెళ్లేందుకు



దారి ఇవ్వాలని కోరుతున్నా. ఈ ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే విద్యా సంస్థల్లో, ఈ ప్రాంత ప్రజలకు 1/3వ వంతు సీట్లు కేటాయించాలని కోరుతున్నా.



## రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కి రాక

### ఘన స్వాగతం పలికిన సీఎం రేవంత్

**బేగంపేట, మహానాడు:** వికారాబాద్ జిల్లా, పూడురు మండలంలో ఇండియన్ నేవీ ఏర్పాటు చేస్తున్న రాడార్ స్టేషన్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కి బేగంపేట విమానాశ్ర



యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వాగతం పలికారు. ఈ సందర్భంలో సీఎం తోపాటు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి ఉన్నారు. వాతావరణం అనుకూలించని కారణంగా హైదరాబాద్ నుంచి రోడ్డు మార్గంలో పూడురు మండలంలోని కార్యక్రమ స్థలికి బయలుదేరారు.

**విజయనగరం పైడితల్లి అమ్మవారి సిరిమాను ఉత్సవం సందర్భంగా విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు. అమ్మ వారి ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకుంటున్నానని ఒక ప్రకటనలో మంత్రి పేర్కొన్నారు.**



## సజ్జలపై లుక్ అవుట్ నోటీసు జారీ

మొదటి పేజీ తరువాయి..

వివరించడంతో సంతృప్తి చెందిన అధికారులు, ఆయనను ఏపీకి వెళ్లేందుకు అధికారులు అనుమతించినట్టు సమాచారం. అప్పటికే హైదరాబాద్ వెళ్లే విమానం టేకాఫ్ కావడంతో మరో విమానంలో హైదరాబాద్ వెళ్లాల్సి వచ్చింది.

## తెలంగాణలో పత్తి రైతుకు మద్దతు ధర కేవలం రూ.5 వేలేనా?

మొదటి పేజీ తరువాయి..

రెండేళ్ల క్రితం పత్తికి 10 నుంచి 15 వేల ధర. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఏమిటీ అనర్థం ? నిన్న పెట్టుబడి సాయం అందించలేదు.నేడు కష్టించి పండించినా కొనుగోళ్లు చేయరా? పత్తి రైతుల జీవితాలతో కాంగ్రెస్ సర్కారు చెలగాటం. ముందుచూపు లేని ముఖ్యమంత్రి వల్లే ఈ అన్యాయం.

### గురుకులాలు శాశ్వతంగా మూసివేసే కుట్ర

ఢిల్లీకి మూటలు పంపేందుకు పైసలు ఉన్నాయి. కమిషన్లు వచ్చే బడా కాంట్రాక్టర్ల బిల్లుల చెల్లింపులకు వేల కోట్లు ఉన్నాయి కానీ.. పేద విద్యార్థుల చదువుకునే గురుకులాల అద్దెలు చెల్లించడానికి పైసలు లేవా ? సిగ్గు, సిగ్గు.. ఇది గురుకులాలు శాశ్వతంగా మూసివేసే కుట్ర లాగా కనబడుతున్నది.

## క్యాట్‌లో ఐఏఎస్‌లకు చుక్కెదురు

మొదటి పేజీ తరువాయి..

ఇవ్వాలంటూ క్యాట్‌ను ఆశ్రయించిన తెలంగాణ, ఏపీ ఐఏఎస్ అధికారులకు చుక్కెదురైంది. వారి పిటిషన్లపై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు క్యాట్ నిరాకరించింది.

ఏపీకి కేటాయించినా ఇంకా తెలంగాణలోనే విధులు నిర్వర్తిస్తున్న ఆమ్రపాలి, వాణీప్రసాద్, రోనాల్డ్‌రాస్, వాకాటి కరుణబీ తెలంగాణకు కేటాయించినా ఏపీలో విధులు నిర్వర్తిస్తున్న సృజనను తమ సొంత క్యాడర్ రాష్ట్రాలకు వెళ్లాల్సిందిగా ఇటీవల డీవోపీటీ ఆదేశాలు ఇచ్చింది. అయితే, డీవోపీటీ ఆదేశాలను సవాల్ చేస్తూ నలుగురు ఐఏఎస్‌లు మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని క్యాట్ ను కోరారు.

ఈ పిటిషన్లపై క్యాట్ మంగళవారం విచారణ చేపట్టింది. ఐఏఎస్ అధికారుల తరపున న్యాయవాదులు వాదనలు వినిపించారు. డీవోపీటీ ఉత్తర్వులు రద్దు చేయాలని కోరుతున్నామని వారు క్యాట్ కు విన్నవించారు. ఈ నెల 16న రిలీవ్ కావాలని డీవోపీటీ ఆదేశాలు ఇచ్చిందని, అయితే, హైకోర్టు ఆదేశాల మేరకు ఐఏఎస్‌ల అభ్యర్థనను డీవోపీటీ పరిశీలించాలని న్యాయవాదులు కోరారు.

డీవోపీటీ నేరుగా నిర్ణయం తీసుకోకుండా, ఏక సభ్య కమిటీని నియమించిందని, కానీ ఐఏఎస్ ల కేటాయింపుపై నిర్ణయాధికారం డీవోపీటీకే ఉంటుందని వారు స్పష్టం చేశారు. అలాంటప్పుడు ఏక సభ్య కమిటీ సిఫారసును డీవోపీటీ ఎలా అమలు చేస్తుందని న్యాయవాదులు ప్రశ్నించారు. ఏక సభ్య కమిటీ డీవోపీటీకి ఇచ్చిన నివేదికను ఐఏఎస్ లకు ఇవ్వలేదని వారు క్యాట్ దృష్టికి తీసుకెళ్లారు. కమిటీ నివేదికను ఐఏఎస్ అధికారులకు ఇవ్వకుండానే డీవోపీటీ ఉత్తర్వులు ఇచ్చిందని ఆరోపించారు.

న్యాయవాదుల వాదనలు విన్న క్యాట్ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. వరదల కారణంగా ఏపీలో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. అలాంటప్పుడు ఏపీకి వెళ్లి వరద ప్రాంతాల్లో ప్రజలకు సేవ చేయాలని లేదా? అని ప్రశ్నించింది.

డీవోపీటీ ఏక సభ్య కమిటీని నియమించినప్పుడే ఐఏఎస్ లు ఎందుకు స్పందించలేదు? ధిక్కరణ పిటిషన్ దాఖలు ఎందుకు చేయలేదని క్యాట్ ప్రశ్నించింది. ఇలాంటి పరిస్థితుల్లో డీవోపీటీ ఆదేశాలపై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని స్పష్టం చేసింది.

# బాబుకి ఈడీ క్లీన్ చిట్

మొదటి పేజీ తరువాయి..

హైదరాబాద్ జోనల్ ఆఫీస్ తాత్కాలికంగా ప్రజా నిధుల దుర్వినియోగంపై దర్యాప్తులో భాగంగా.. 2002 మనీలాండరింగ్ నిరోధక చట్టం (PMLA), 23.54 కోట్లు, సిమెన్స్ ప్రాజెక్ట్ కోసం ఉద్దేశించిన నిధులను స్వాహా చేయడం ద్వారా ప్రభుత్వాన్ని మోసం చేసినందుకు వీ/o డిజైన్‌టెక్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ (DTSPL) మరియు ఇతరులపై ఆంధ్రప్రదేశ్ జ×ణ నమోదు చేసిన FIR ఆధారంగా విచారణ జరిగింది.

డీటీఎస్‌పీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ వికాస్ వినాయక్ ఖన్‌వెల్కర్, సీమెన్స్ ఇండస్ట్రీ సాఫ్ట్‌వేర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మాజీ మేనేజింగ్ డైరెక్టర్ సౌమ్యాద్రి శేఖర్ బోస్ (అలియాస్ సుమన్ బోస్) సహా కీలక వ్యక్తులు, ఈడీకి పాల్పడినట్లు విచారణలో వెల్లడైంది. సీమెన్స్ ఇండస్ట్రీ సాఫ్ట్‌వేర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, వారి సహచరులతో కలిసి షెల్ కంపెనీలు, బహుళ-లేయర్ లావాదేవీల ద్వారా ప్రభుత్వ నిధులను మళ్లించింది. ఈ నిధులు ఎప్పుడూ సరఫరా చేయని మెటీరియల్‌లు, సేవల కోసం బోగస్ ఇన్‌వాయిస్‌ల ముసుగులో దుర్వినియోగం చేయబడ్డాయి.

గతంలో ఈడీ రూ.లక్ష విలువైన ఫిక్స్‌డ్ డిపాజిట్లను అటాచ్ చేసింది. డిటిఎస్‌పిఎల్‌కు చెందిన రూ.31.20 కోట్లు, దీనిని పిఎంఎల్‌ఎ కింద అడ్జుడికేటింగ్ అథారిటీ ధృవీకరించింది. ఈ కేసులో ఖన్వెల్కర్, బోస్, ముకుల్ చంద్ర అగర్వాల్ మరియు సురేష్ గోయల్‌లతో సహా పలువురు వ్యక్తులను అరెస్టు చేశారు మరియు విశాఖపట్నంలోని ప్రత్యేక కోర్టు లో ప్రాసిక్యూషన్ ఫిర్యాదు దాఖలు చేయబడింది.

ఈ కుంభకోణంలో ప్రమేయం ఉందని ఆరోపిస్తూ ఆంధ్రప్రదేశ్ పోలీసులు నాయుడుని అరెస్టు చేయగా, ఈడీ దర్యాప్తులో నాయుడుకి నిధుల మళ్లింపుతో సంబంధం ఉన్నట్లు ఆధారాలు లభించలేదని క్లీన్‌చిట్ ఇచ్చింది. దీనితో నాటి జగన్ సర్కారు, చంద్రబాబును అన్యాయంగా 53 రోజులు జైల్లో పెట్టినట్లు ఈడీ ప్రకటనతో తేలిపోయింది.

నిజానికి చంద్రబాబు అరెస్టే జగన్ ప్రభుత్వ పతనాన్ని శాసించింది. దేశ, విదేశాల్లోని తెలుగువారంతా చంద్రబాబు అరెస్టుకు నిరసనగా,




ఎక్కడికక్కడ ఉద్యమాలు నిర్వహించారు. హైదరాబాద్‌లో ఎలాంటి సమీకరణ లేకుండానే.. పార్టీ పొలిట్‌బ్యూరోసభ్యుడు, చంద్రబాబు రాజకీయ కార్యదర్శి టీడీ జనార్దన్ వ్యూహాత్మక సమన్వయంతో.. వేలాది మంది ఐటి ఉద్యోగులు రోడ్డెక్కిన వైనం, నాటి బీఆర్ఎస్ సర్కారును ఇబ్బందిపెట్టింది.



ఆ ఘటనలో టిడి జనార్దన్ హైదరాబాద్‌లోని ఐటి సంస్థల ఉద్యోగులతో సమావేశాలు నిర్వహించారు. ఆ సందర్భంలో గచ్చిబౌలిలో నిర్వహించిన భారీ సమావేశానికి నాటి ఎంపి రఘురామకృష్ణంరాజు కూడా హాజరయ్యారు. బాబు అరెస్టును నిరసిస్తూ హైదరాబాద్ మెట్రోరైళ్లలో ఐటి ఐద్యోగులు నిర్వహించిన మౌన నిరసన అందరినీ ఆక ర్షించింది. తర్వాత బాబుకు సంఘీభావంగా ఐటి ఉద్యోగులు, భారీ కార్ల ర్యాలీతో రాజమండ్రి జైలుకు వెళ్లిన విషయం తెలిసిందే. ఎటువంటి ఆధారాలు కనుగొనబడలేదు.

ఈ కేసుతోనే లోకేష్ నాయకత్వ ప్రతిభ బయటకొచ్చింది. ఒకవైపు తండ్రి అరెస్టును దిగమింగుకుని, తనకు సంఘీభావం ప్రకటించేందుకు వచ్చిన వారితో మాట్లాడారు. అటు ఢిల్లీకి వెళ్లి న్యాయవాదులతో చర్చించారు. ఇటు తండ్రి అరెస్టుతో డీలా పడ్డ కుటుంబానికి ధైర్యం ఇచ్చారు. ఈ కేసులో తన తండ్రి నిర్దోషిత్వం నిరూపించేందుకు జాతీయ మీడియాతోపాటు, జాతీయ పార్టీ నేతలతో భేటీ అయ్యారు. అటు బాబు భార్య భువనేశ్వరి, కోడలు బ్రహ్మణి సైతం ఆవేదనను దిగమింగుకుని, తమకు మనోధైర్యం చెప్పేందుకు వచ్చే వేలాదిమందిని కలిసేవారు.

# నిద్రపోతున్న నాలుగో సింహం!

మొదటి పేజీ తరువాయి..

అజా లేరు. అసలు పంచ్ ప్రభాకర్‌ను తీసుకువచ్చే మొనగాడే లేడు. అంటే వారంతట వారు కలుగులోంచి బయటకు వస్తే తప్ప, పట్టుకోలేని దిక్కుమాలిన దుస్థితిలో ఉన్నారా? పోనీ గత ఐదేళ్లలో కూడా ఇంత ప్రజాస్వామ్యయుతంగా.. ఇంత నిర్లిప్తంగా.. ఇంత కరుణామయుల్లా పనిచేశారా అంటే అదీలేదు. మరి పోలీసులు ఏం చేస్తున్నట్లు? పైగా జగన్ జమానాలో పార్టీ నేతలపై రెచ్చిపోయిన వారికే మళ్లీ అందలం? అంటే నిఘా నిద్రపోతోందా? అలాంటి జగనాభిమాన అధికారులెవరో సర్కారుకు నివేదికలివ్వరా? అసలు గత ఐదేళ్లలో రాష్ట్రంలో ఏం జరిగిందో తెలిసినవారికే, నిఘా వేసే బాధ్యతలు అప్పగించారా? ఇవీ..సోషల్‌మీడియాలో నిప్పులు కక్కుతున్న టీడీపీ సోషల్‌మీడియా సైనికుల పోస్టులు.

జగన్ జమానాలో డీజీపీ ఆఫీసుకి కూతవేటు దూరంలో ఉన్న, టీడీపీ రాష్ట్ర కార్యాలయమైన ఎన్టీఆర్‌భవన్‌పై.. వైసీపీ ముష్కరమూకలు చేసిన ఆటవిక దాడిలో, పార్టీ ఆఫీసు ధ్వంసమయింది. జీతాల కోసం పనిచేసే అమాయక ఉద్యోగులను రాక్షసంగా గాయపరిచారు. డజన్ల సంఖ్యలో బీహార్ తరహాలో తెగబడి చేసిన ఆ దాడి దృశ్యాలు, సోషల్‌మీడియాలో ఇప్పటికీ తిరుగుతూనే ఉన్నాయి.

అప్పట్లో దానిపై దాడిచేసిన వారికి నోటీసులు ఇచ్చి పంపిన పోలీసులు, ఫిర్యాదు చేసిన వారిపై మాత్రం కేసులు పెట్టారు. అప్పిరెడ్డి, దేవినేని అవినాష్, నందిగం సురేష్ వంటి వారిపై కేసులు పెట్టారు. వారిని పోలీసులు విచారించారు. ఆ సందర్భంగా తమకు గుర్తు లేదన్న సమాధానం ఇచ్చారు. ఫోన్లు ఇచ్చేందుకు నిరాకరించారు. 'ఆ విచారణ అలా విజయవంతంగా జరిగిందన్న'మాట.

తాజాగా ఈ కేసును ప్రభుత్వం సీఐడీకి అప్పగించింది. ఈ మొత్తం దాడిలో కీలకపాత్ర పోషించిన అప్పిరెడ్డి అనుచరుడు, పానుగంటి చైతన్య పోలీసులకు దొరకకుండా పారిపోయాడు. అతనొక్కడే కాదు. ఆ దాడిలో భాగస్వాములయిన కిరాయి మనుషులు కూడా పారిపోయారు.

అయితే అందులో కీలక పాత్ర పోషించిన చైతన్య కోసం, పోలీసులు ఎంత కష్టపడినా కనిపించలేదట. ఒళ్లంతా కళ్లు చేసుకుని వెదికినా కనిపించలేదట. జాలర్ల నుంచి ఎన్ని వలలు తెచ్చినా దొరకలేదట. అతగాడి ఫోన్లపై నిఘా వేసినా ఆచూకీ తెలియలేదట.

అయితే విచిత్రంగా అదే చైతన్య.. తన లాయర్ ద్వారా దిలాసాగా వచ్చి కోర్టులో లొంగిపోయారు. నదురు బెదురు లేకుండా, బేఫర్వాగా వచ్చి కోర్టులో లొంగిపోయిన ఈ సమర్థుల జీవనయాత్ర సర్కారును వెక్కిరించింది. ఇది నిస్సందేహంగా పోలీసుల అసమర్థత-నిస్సహాయతను స్పష్టం చేస్తోంది. దీనిపై టీడీపీ సోషల్‌మీడియాలో శరపరంపరగా పోలీసులపై విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు.

ముసుగు ధరించిన చైతన్య, తన న్యాయవాదులతో వచ్చి మంగళగిరి కోర్టులో లొంగిపోవడం పోలీసుల అసమర్థ-వైఫల్యాన్ని జమిలిగా చాటినట్లయింది. చైతన్య రావడం, లొంగిపోవడం, కోర్టు 14 రోజుల రిమాండ్‌కు తరలించడం ముగిసిన తర్వాత విచారణాధికారులు నింపాదిగా మంగళగిరి కోర్టుకు వెళ్లడం విశేషం.

ఫలితాల తర్వాత గుంటూరు నుంచి జంపయిన చైతన్యను పటుకునేందుకు, పోలీసులు నాలుగు బృందాలు ఏర్పాటుచేశారు. వారిని ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాలకు పంపించారు. అంటే చైతన్య కోసం బోలెడు డబ్బు ఖర్చు చేశారన్నమాట.

అయితే స్విచ్ఛాఫ్ చేసుకున్న చైతన్య ఎవరికీ దొరక్కుండా తిరుగుతూనే ఉన్నాడు. హటాత్తుగా మంగళగిరి కోర్టులో లొంగిపోవడం బట్టి, పోలీసుల విచారణ ఎంత వేగంగా జరిగిందో అర్థమవుతుంది. పోలీసులు నాలుగైదు బృందాలు ఏర్పాటుచేసినా, చైతన్య దొరక్కుండా కోర్టుకు వచ్చి లొంగిపోయాడంటే.. నాలుగైదు రాష్ట్రాలకు వెళ్లిన పోలీసులకు దారి ఖర్చులు వృధా అయ్యాయే తప్ప, ఫలితం కనిపించలేదన్నది స్పష్టమయింది.

"ఈ కేసులో పోలీసుల విచారణ వేగం చూసి నత్తలు కూడా ఈర్ష్యపడినట్లున్నాయి. పోలీసులు తమకంటే వేగంగా ఎలా కదలగలుగుతున్నారని నత్తలు కూడా నవ్వుకున్నట్లున్నాయి" అంటూ సోషల్‌మీడియాలో తమ్ముళ్లు వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు.

ఇదే కేసులో ఉన్న వైసీపీ ఎమ్మెల్సీ అప్పిరెడ్డిని, అంతకుముందు ఈవీఎంను బద్దలుకొట్టిన మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లిని పట్టుకోవడంలోనూ పోలీసులు చేతులెత్తేశారు. నత్తలతోపోటీ పడిన విచారణపై పార్టీ శ్రేణులు భగ్గుమన్నాయి. అప్పిరెడ్డికి పోలీసు శాఖలోని కొందరు అధికారులతోపాటు, గుంటూరులోని కమ్మ సామాజికవర్గానికి చెందిన కొందరు టీడీపీ నేతలు కూడా సహకరించారన్న ఆరోపణలు వచ్చాయి. తాజాగా ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజును చావగొట్టిన నాటి సీఐడీ అధికారి విజయ్‌పాల్‌ను పట్టుకోవడంలోనూ పోలీసులు చేతులెత్తేయడంపైనా సోషల్‌మీడియా సైనికులు ఫైరవుతున్నారు.

ఆయనకు గుంటూరు ఎస్‌బీలోని ఓ కిందిస్థాయి అధికారి ఉప్పందించిన ఫలితంగానే, ఆరోజు రాత్రి విజయపాల్ గుంటూరు నుంచి పారిపోయారన్న ఆరోపణలు వినిపించాయి. విజయ్‌పాల్ కోసం ఎంత వెతికినా కనిపించలేదన్న పోలీసులు.. ఆయన ఢిల్లీలో తేలి, న్యాయవాది సాయంతో ఊరట తెచ్చుకున్నారు. ప్రస్తుతం ఆయనను విచారిస్తున్నప్పటికీ నో యూజ్. ఈవిధంగా పోలీసులకు కనిపించని నిందితులు.. లాయర్లకు మాత్రమే ఎందుకు కనిపిస్తున్నారంటే, పోలీసులు పనిచేస్తున్నట్లా? నిద్రపోతున్నట్లా అని తెలుగుతమ్ముళ్లు వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు.

కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత పోలీసు నియామకాల్లో జరిగిన తప్పులే ఇంకా కొనసాగుతున్నాయని సోషల్‌మీడియా సైనికులు విమర్శల వర్షం కురిపిస్తున్నారు. జగన్ జమానాలో ఆయనపై తిరుగుబాటు చేసిన నాటి సీనియర్ ఐపిఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావును చీటర్ అంటూ, అప్పట్లోనే ఫేస్‌బుక్‌లో దూషించిన ఓ అడిషనల్ ఎస్పీకి, 'పశ్చిమగోదావరి జిల్లాలో కీలక బాధ్యత అప్పగించిన మేధావులకు మా జోహార్లు' అంటూ వెటకారాలాడుతున్నారు.

సహజంగా కానిస్టేబుళ్లు తమపై అధికారి అయిన ఎస్ఐ, సీఐని దూషించేందుకే భయపడతారు. కానీ ఇంకా డీజీపీ హోదాలోనే ఉన్న ఒక స్టేట్ ఆఫీసర్‌ను, ఒక అడిషనల్ ఎస్పీ స్థాయి అధికారి దూషిస్తూ, ఫేస్‌బుక్‌లో పోస్టు పెడితే చర్యలు తీసుకోకపోగా.. పెద్ద జిల్లాలో పోస్టింగ్ ఇవ్వడమేమిటన్నది తమ్ముళ్ల ప్రశ్న.

ఇక విపక్ష నేత చంద్రబాబును, అనపర్తిలో అర్ధరాత్రి సెల్‌ఫోన్ వెలుగులో నడిపించిన సీఐ, ఎస్ఐలకు.. కోనసీమ జిల్లాలో కీలక బాధ్యతలు అప్పగించడం పైనా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కోనసీమకు మారిన ఆ అధికారికి ఇప్పటికీ జగనాభిమానం పోలేదని, తమ కార్యకర్తలపై జగన్ సర్కారు తెరిచిన రౌడీషీట్లు తొలగించాలంటూ.. కూటమి ఎమ్మెల్యేలు ఇచ్చే వినతిపత్రాలను, ఆయన బుట్టదాఖలు చేస్తున్నారన్న విమర్శలున్నాయి. జిల్లా కీలక అధికారి సైతం, ఆయన మాటలే వింటున్నట్లు తెలుగుతమ్ముళ్లు చెబుతున్నారు.

మంత్రి సుభాష్ ప్రాతినిధ్యం వహిస్తున్న రామచంద్రాపురం నియోజవర్గంలో, నాటి వైసీపీ ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు... ఎన్నికల్లో తన అవసరానికి తీసుకువచ్చిన డీఎస్పీనే, మంత్రి సుభాష్ కొనసాగించడంపైనా టీడీపీ సోషల్‌మీడియా సైనికులు విరుచుకుపడుతున్నారు. రెండుసార్లు డీఎస్పీ బదిలీలు జరిగినా, ఆయనను మాత్రం కదిలించకపోవడంపై తమ్ముళ్లు కారాలు మిరియాలు నూరుతున్నారు. ఎన్నికల ముందు పార్టీలో చేరిన మంత్రికి, కార్యకర్తల త్యాగాలు ఏం తెలుసని నిలదీస్తున్నారు.

పార్టీ అధినేత చంద్రబాబునాయుడు. చిత్తూరు జిల్లా అంగళ్లులో ఎన్నికల ప్రచారానికి వెళ్లినప్పుడు, ఆయనపై వైసీపీ నేతలు రాళ్ల దాడి చేశారు. దానితో కార్యకర్తలు ప్రతిఘటించారు. ఆ ఘటనలో స్వయంగా చంద్రబాబుతోపాటు, బాధితులైన కార్యకర్తలపై కేసులు పెట్టిన అధికారి గంగాధర్‌రావుకు,కృష్ణాజిల్లా ఎస్పీ పోస్టింగ్ ఇవ్వడంపై పార్టీ సోషల్‌మీడియా సైనికులు చేసిన హాట్ కామెంట్స్ తెలిసినవే.

ఎన్నికల చివరి రోజుల్లో నాటి సీఎం జగన్‌పై, యువకులు రాయి విసిరిన కేసులో.. ఇప్పటి ఎమ్మెల్యే బొండా ఉమాను అరెస్టు చేసేందుకు అప్పటి విజయవాడ పోలీసు అధికారి రమణమూర్తి వ్యవహరించిన తీరుపై, బొండా సహా కార్యకర్తలు కన్నెర్ర చేశారు. తర్వాత అదే రమణమూర్తి, సినీనటి జత్వానీ కుటుంబాన్ని ముంబై నుంచి తీసుకువచ్చిన దానిలోనూ, కీలకపాత్ర పోషించారన్న ఆరోపణలున్నాయి. అయితే ఆయనకు గుంటూరు జిల్లా అడిషనల్ ఎస్పీగా పోస్టింగ్ ఇవ్వడంతో క్యాడర్ భగ్గుమంది. ఆయనకు పోలీసు శాఖలోని ఓ కీలక అధికారి ఆశీస్సులున్నట్లు ప్రచారం జరిగింది. రఘురామకృష్ణంరాజు కేసులో విచారణాధికారి అయిన రమణమూర్తి, ఇప్పటివరకూ ఒక్కరినీ పట్టుకోలేని కారణంతో ఆయనను తప్పించి, ప్రకాశం ఎస్పీకి కేసు విచారణ అధికారి బాధ్యతలు అప్పగించాల్సి వచ్చింది.

ఇక జగనాభిమానులైన ఐపిఎస్‌లలో ఒకరైన అమ్మిరెడ్డికి, కీలకమైన డీజీపీ ఆఫీసులో డీఐజీ అడ్మిన్‌గా నియమించడంపై తమ్ముళ్లు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన, ఓ మంత్రి సిఫారసుతోనే ఆయనకు పోస్టింగ్ ఇచ్చారని, క్యాబినెట్‌లో రెండు-మూడు స్థానాల్లో ఒకటైన శాఖను వెలిగిస్తున్న సదరు మంత్రిగారే.. అమ్మిరెడ్డి పక్షాన చక్రం తిప్పారంటూ, సోషల్‌మీడియాలో తమ్ముళ్లు విరుచుకుపడుతున్నారు. అమ్మిరెడ్డి ఉమ్మడి అనంతపురంలో పనిచేసినప్పటి బంధం, ఇప్పుడు పనికివచ్చిందంటున్నారు. పులివెందులలో వైసీపీ కాంట్రాక్టర్ల బిల్లులను సంపూర్ణంగా ఇచ్చేసి, విశాల హృదయాన్ని చాటుకున్న వైనాన్ని ఈ సందర్భంగా తమ్ముళ్లు గుర్తు చేస్తున్నారు.

ఈ విధంగా జగన్ హయాంలో రెచ్చిపోయిన వారిని, జగన్ మాదిరిగా హింసించమని తాము కోరుకోవడం లేదని, కనీసం వారిని పట్టుకుని దోషిగా నిరూపించకపోతే, ఇక మా త్యాగాలకు అర్థం ఏమిటన్నది ప్రశ్న. రఘురామకృష్ణంరాజును హింసించిన వారిలో ఇప్పటివరకూ ఒక్కరినీ అరెస్టు చేయలేదంటే.. ఏపీలో అసలు పోలీసు వ్యవస్థ పనిచేస్తుందా? మా త్యాగాలు వృధాయేనా? అన్న అనుమానాలు వస్తున్నాయంటూ, తమ్ముళ్లు సోషల్‌మీడియాలో విరుచుకుపడుతున్నారు.

అయితే అసలు అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలోనే.. నిఘా వ్యవస్థను బలోపేతం చేయడంపై దృష్టి సారించడంలోనే, పార్టీ-ప్రభుత్వం విఫలమయిందన్న మరికొన్ని కథనాలు, సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి.

జగన్ జమానాలో ఎవరెవరు ఇబ్బందులు పడ్డారు? అప్పటి పోలీసులు ఎవ రిని ఇబ్బందులు పెట్టారు? ప్రభుత్వం మారిన తర్వాత ఇచ్చిన పోస్టింగులలో జగన్ అభిమానులెవరు? వైసీపీకి అనుకూలంగా పనిచేసిందెవరన్న కీలక అంశాలపై.. అవగాహన ఉన్న అధికారిని నిఘా విభాగంలో నియమిస్తే, ఈ సమస్య ఉండేది కాదంటున్నారు. పోనీ ఈ అంశాలలో నాటి జగన్ బాధితుడైన సీనియర్ ఐపిఎస్ ఏబీ వెంకటేశ్వరరావు వంటి అధికారుల సలహాలు తీసుకున్నా, ఈ సమస్యలు వచ్చేవి కాదన్న వాదన వినిపిస్తోంది.

అందుకు భిన్నంగా జగన్ హయాంలో రాష్ట్రంలో లేని వారికి.. అంత కీలకమైన బాధ్యతలు అప్పగిస్తే, నాటి విషయాలు ఆ అధికారికి ఎలా తెలుస్తాయని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం నియమించిన అధికారి నిజాయితీపరుడు, ముక్కుసూటి అయినప్పటికీ.. ఐదేళ్లు రాష్ట్రంలో లేని వారికి ఆ బాధ్యత అప్పగిస్తే, పార్టీ-ప్రభుత్వ లక్ష్యం- కార్యకర్తల ఆకాంక్షలు నెరవేరడానికి, ఎన్నేళ్లు పడుతుందన్నది సోషల్‌మీడియాలో తమ్ముళ్లు సంధిస్తున్న ప్రశ్నలు.

# జగన్‌ను జీవితాంతం జైలులో పెట్టినా ఆ పాపం పోదు

### - ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు విమర్శ

**వినుకొండ, మహానాడు:** జే-బ్రాండ్ల జగన్ రెడ్డిని జీవితాంతం జైల్లో పెట్టినా మద్యం అవినీతిలో అతను చేసిన పాపాలు పోవని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు వ్యాఖ్యానించారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని అయిదేళ్లు ప్రజల రక్తమాంసాలతో వ్యాపారం చేసిన రాక్షసుడికి అసలు కూటమి ప్రభుత్వం విధానాలపై మాట్లాడే అర్హత ఉందా అని ప్రశ్నించారు. జగన్ దుర్మార్గపు విధానాలను సంస్కరించి అత్యంత పారదర్శకంగా నూతన విధానం తీసుకువస్తే పసలేని పిచ్చి విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా బొల్లాపల్లి మండలం రావులాపురం, గండిగనుములలో మంగళవారం మాజీ ఎమ్మెల్యే మక్కెనతో కలిసి పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే జీవీ భూమి పూజ నిర్వహించి శిలాఫలకాలు ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడిన ఆయన... జగన్ పాలన లో నాసిరకం మద్యం సరఫరా చేసి 30 వేల మంది అక్కాచెల్లెళ్ల తాళిబొట్లు తెంచారని ఆవేదన వ్యక్తం చేశారు. రూ.50 ఉన్న మద్యం రూ.250 చేసి దోచుకుంది వాస్తవం కాదా అని నిలదీశారు.



జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 16, అక్టోబర్ 2024 ||



# గురుకులాలకు తాళం వేస్తే కఠిన చర్యలు

- గేట్లకు తాళాలు వేసిన వారి పై క్రిమినల్ కేసులు
- కలెక్టర్లకు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలు



**హైదరాబాద్,మహానాడు:**

దసరా సెలవుల అనంతరం విద్యాశాఖకు సంబంధించి గురుకులాలు, కాలేజీలు, పాఠశాలలు ప్రారంభం అవుతున్నాయి.70 శాతం గురుకులాలు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. ఇది ఈ 10 నెలల్లో పెట్టిన బకాయిలు కాదు ఇది యజమానులు గమనించాలి.గత కొద్ది సంవత్సరాలుగా రాని బకాయిలు అడగలేక.

ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి నాయకత్వంలో వివరాలు తెప్పించుకొని వాటిని విడుదల చేసి భవనాల సమస్యలు పరిష్కరించాలని సమావేశాలు కూడా నిర్వహించాము.నేడో రేపు నిధులు విడుదల చేసే సమయంలో ప్రభుత్వంతో ఎవరి మాటలు పట్టుకొని కావాల్సి కవ్వింపు చర్యలకు పాల్పడవద్దని కోరుతున్న.

ఇది మంచిది కాదు ప్రభుత్వం బకాయిలు చెల్లించే ప్రక్రియ కొనసాగుతుంది. గురుకుల మంత్రిగా విజ్ఞప్తి చేస్తున్న ఇబ్బందితో గురుకుల పెట్టిన బ్యానర్లు వెంటనే తొలగించాలి.విద్యార్థులకు సక్రమంగా తరగతులు నడిపించే విధంగా చర్యలు తీసుకోవాలి.లేదంటే ప్రభుత్వపరంగా చర్యలు ఉంటాయి. పాత బకాయిలు ఇప్పించే బాధ్యత మాది.

నేను ,ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క అన్ని గురుకులాల పై సమీక్ష నిర్వహించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారు. గురుకుల భవనా యజమానులకు విజ్ఞప్తి వెంటనే బ్యానర్లు తొలగించాలి. విద్యార్థులకు స్వాగతం పలకండి. వారి విద్యా బోధనకు ఆటంకం కలిగిస్తే చట్టపరంగా ఎటువంటి చర్యలు ఉంటాయో మీకు తెలుసు.

మీకు బకాయిని చెల్లించే బాధ్యత మాది లేదంటే నన్ను గాని, ముఖ్యమంత్రిని కానీ అధికారులను కలవండి. పాత బకాయిలతో సహా మెస్ చార్జీలు మూడురోజుల క్రితమే చెల్లించాం.గురుకులాలు తాళం వేసి తలుపులు వేస్తే కఠిన చర్యలు ఉంటాయి.

గురుకుల ప్రిన్సిపల్ అర్సీవో లు ఎక్కడైనా యజమానులు ఇబ్బందులు పెడితే, పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదులు చేయండి. క్రిమినల్ చర్యలు తీసుకోండి. కలెక్టర్‌లకి ఆదేశాలు ఇస్తున్నాం ప్రత్యామ్నాయంగా అక్కడ నుండి ఖాళీ చేసి వేరే భవనాలు చూడండి. బకాయిలు చెల్లించే బాధ్యత మాది.

# మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యం

- అత్యాచారాలు, దాడులకు పాల్పడే వారిపై తక్షణమే కఠిన చర్యలు
- శ్రీ సత్యసాయి జిల్లాలో అత్తాకోడళ్లపై సామూహిక అత్యాచారం చేసిన నిందితులను 48 గంటలలో పట్టుకుని రిమాండ్‌కు పంపాం
- శ్రీ సత్యసాయి & బాపట్ల జిల్లాల్లో మహిళలపై జరిగిన అత్యాచార కేసులు ప్రత్యేక కోర్టు ద్వారా విచారణకు హైకోర్టుకు లేఖ
- రాష్ట్ర హోమ్ & విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత



**అమరావతి,మహానాడు:**

రాష్ట్రంలో మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తున్నదని, అత్యాచారాలకు, దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు ఏ మాత్రం వెనుకాడే ప్రసక్తే లేదని రాష్ట్ర హోమ్ మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు.

మంగళవారం సచివాలయం నాల్గో బ్లాక్ పబ్లిసిటీ సెల్లో డి.జి.పి. ద్వారకా తిరుమలరావు, లా అండ్ ఆర్డర్ ఐ.జి. శ్రీకాంత్ తో కలసి ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రభుత్వం ఇస్తున్న అత్యధిక ప్రాధాన్యతను వివరించారు. రాష్ట్రంలో మహిళలు, చిన్నారుల భద్రతకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అత్యంత ప్రాధాన్యత నిస్తూ తరచుగా డి.జి.పి., పోలీస్ ఉన్నతాధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు.

రాష్ట్రంలో మహిళలు, చిన్నారులపై ఏ మాత్రం దాడులు, అత్యాచారాలు జరిగిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు స్పందిస్తూ సంబందిత జిల్లాల ఎస్పీలతో నేరుగా మాట్లాడుతూ పోలీస్ యంత్రాగాన్ని అప్రమత్తం చేయడమే కాకుండా నిందితులను వెంటనే పట్టుకుని శిక్షపడేలా చేయడం జరుగుచున్నదన్నారు.

ఈ నెల 12వ తేదీన శ్రీ సత్యసాయి జిల్లాలో అత్తాకోడళ్లపై సామూహిక అత్యాచారం జరగడం అనేది ఒక దురదృష్టకరమైన సంఘటన అని, అయితే ఈ కేసుకు సంబంధించిన నిందితులను 48 గంటల్లోనే పట్టుకుని రిమాండుకు పంపడం జరిగిందన్నారు.

దేవీ నవరాత్రుల సందర్భంగా విజయవాడ ఇంద్ర కీలాద్రిపై మరియు తిరుమల్లో బ్రహ్మోత్సవాల సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసే పనుల్లో పోలీసు యంత్రాంగం అంతా నిమగ్నమై ఉన్నప్పటికీ, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం సహకారంతో కొండలు కోనలు అనకుండా 200 కి.మి. పాటు వెంటాడి ఐదుగురు నిందితులను 48 గంటల్లోనే పట్టుకోవడం జరిగిందన్నారు.

వీరిలో ఒక నిందితుడు 14వ ఏట నుండే పలు రేప్ కేసులు, దొంగతనాల్లో ప్రమేయం ఉన్న నేరచరితుడని, అతని పై దాదాపు 37 కేసుల వరకూ నమోదు అయినట్లు ఆమె తెలిపారు. అదే విధంగా బాపట్ల జిల్లాలో ఒక మహిళపై అత్యాచారం జరిపి హత్య చేసిన కేసుకు సంబందించిన నిందితులను కూడా 42 గంటల్లో పట్టుకోవడం జరిగిందన్నారు.

ఈ రెండు కేసుల విషయంలో నిందితులకు తక్షణమే కఠిన శిక్షలు పడేలా చూడాలనే ఉద్దేశ్యంతో ప్రత్యేక కోర్టుకు అప్పగించి విచారణ జరిపించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, అందుకు తగ్గట్టుగా రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానానికి ఒక లేఖను కూడా వ్రాయడం జరుగుచున్నదని ఆమె తెలిపారు.

అదేవిధంగా రాష్ట్రంలో శాంతి భద్రతలను మరింత పటిష్టంగా అమలు పర్చాలనే లక్ష్యంతో రాష్ర వ్యాప్తంగా అన్ని ముఖ్యమైన కూడళ్లు, ప్రాంతాలు, దేవాలయాలు, చర్చిలు, మసీదులు, ప్రభుత్వ, ప్రైవేటు వసతి గృహాలు, కళాశాలలు, పాఠశాలల వద్ద సి.సి. కెమేరాలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు.

ప్రైవేటు సంస్థలు, ప్రాంగణాల్లో ఉండే సి.సి. కెమెరాలను పోలీస్ శాఖతో అనుసంధానం చేస్తే వెంటనే నిందితులను పట్టుకునే అవకాశం ఉంటుందని, అందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. సి.సి. కెమేరాలు లేని చోట్ల డ్రోన్ల సహకారంతో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరుగుచున్నదని, డ్రోన్లు కూడా లేని చోట మొబైల్ ఫోన్ నే ఆయుధంగా ఉపయోగిస్తూ రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు రాష్ట్ర ప్రజలు సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

పోలీస్ వారి తక్షణ సహకారానికై 112 లేదా 100కు ఫోన్ చేయాలని ఆమె కోరారు. మహిళలు, చిన్నారులపై జరిగే అత్యాచారాలు, దాడులకు సంబందించిన ఫిర్యాదులు కూడా ఈ నెంబర్లకు చేయవచ్చని, అయితే ఫిర్యాదు చేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని, అవసరమైతే వారికి భద్రత కూడా కల్పించడం జరుగుతుందని ఆమె తెలిపారు.

# పవన్ చెప్పారు.. అధికారులు చేశారు!

- గుడివాడ నియోజకవర్గంలో నీటి నమూనాల సేకరణ
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో తాగు నీటి నాణ్యత పరీక్షలు
- 44 మంది ఇంజినీరింగ్ సహాయకులతో ఆరు బృందాలు ఏర్పాటు
- మూడు మండలాల్లో పర్యటించి నమూనాలు సేకరించి, ల్యాబ్స్‌లో పరీక్షలు



**గుడివాడ,మహానాడు:**

'పల్లె పండుగ' కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి గుడివాడ నియోజక వర్గంలోని 44 నివాస ప్రాంతాల్లో తాగు నీటి



సమస్య, అక్కడ ఉన్న నీరు రంగు మారిపోయి ఉన్న సమస్య వచ్చాయి. తక్షణమే ఆ ప్రాంతాల ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించాలని, అక్కడ ఉన్న నీటిని పరీక్షించాలని పవన్ కళ్యాణ్ పల్లె పండుగ వేదిక నుంచే ఆదేశాలు ఇచ్చారు. ఈ మేరకు ఆర్.డబ్ల్యూ.ఎస్. యంత్రాంగం క్షేత్ర స్థాయిలో పర్యటించి నీటి నమూనాల సేకరణ మొదలుపెట్టింది. గుడివాడ నియోజకవర్గంలోని నందివాడ, గుడివాడ, గుడ్లవల్లేరు మండలాల్లో నీరు రంగు మారిపోయి తాగేందుకు ఏ మాత్రం ఉపయోగపడటం లేదని, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము రంగు మారిన నీటిని సీసాల్లో చూపించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వెంటనే స్పందించి ఆదేశాలు ఇచ్చారు.

ఈ ఆదేశాలకు అనుగుణంగా ఆరు బృందాలను ఏర్పాటు చేశారు. 44 మంది ఇంజినీరింగ్ అసిస్టెంట్స్ ఈ బృందాల్లో ఉన్నారు. గుడివాడ, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల్లోని ఏడు నివాస ప్రాంతాలలో వీరు మంగళవారం పర్యటించి నీటి నమూనాలు సేకరించారు. అక్కడి ప్రజల నుంచి వివరాలు సేకరించి నమోదు చేసుకున్నారు.

ఈ నీటి నమూనాలను ల్యాబ్స్‌కి పంపించారు. నీటి పరీక్షలు నిర్వహిస్తున్నామని, స్వచ్ఛమైన తాగునీరు అందించే ఏర్పాట్లు చేస్తున్నామని ఆర్.డబ్ల్యూ.ఎస్. అధికారులు ఉప ముఖ్యమంత్రి కార్యాలయానికి వివరాలు అందించారు.

# తుపాను వేళ ఆమె కృషి 'అనిత'ర సాధ్యం!

- తుపాను నేపథ్యంలో హోం మంత్రి అనిత వరుస సమీక్షలు
- కలెక్టర్లను అప్రమత్తం చేస్తూ ఎప్పటికప్పుడు ఆదేశాలు
- ప్రజలకు ఫోన్‌లు, సందేశాల ద్వారా అప్రమత్తం చేస్తున్న విపత్తు నిర్వహణ సంస్థ
- విజయనగరం జిల్లా ఇన్చార్జ్ మంత్రిగా హోం మంత్రి వంగలపూడి అనిత



**అమరావతి,మహానాడు:**

తుపాను నేపథ్యంలో రాష్ట్ర హోం, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత వరుస సమీక్షలు నిర్వహిస్తున్నారు. తాడేపల్లిలోని విపత్తు నిర్వహణ సంస్థ కార్యాలయంలోనే ఉంటూ జిల్లా కలెక్టర్లకు ఎప్పటికపుడు తగు ఆదేశాలిస్తున్నారు.

దక్షిణ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం మరింత బలపడి



పశ్చిమ వాయవ్య దిశగా పయనించే అవకాశం ఉండడంతో దక్షిణకోస్తా, రాయలసీమ తుపాను ప్రభావిత ప్రాంతాల ప్రజలను ఫోన్ లు, సందేశాల ద్వారా ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారు. రానున్న రెండు, మూడు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ సమాచారంతో జిల్లాల యంత్రాంగాలను తగు విధంగా సంసిద్ధంగా ఉంచాలని హోంమంత్రి పేర్కొన్నారు.

సహాయక చర్యల నిమిత్తం ఇప్పటికే ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచినట్లు ఆమె పేర్కొన్నారు. ఇప్పటికే చిత్తూరు, కర్నూలు, నెల్లూరు, నంద్యాల, తిరుపతి, ప్రకాశం జిల్లాలలోని ప్రతి మండలంలో కమాండ్ కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేశామన్నారు.

విపత్తు నిర్వహణ సంస్థ కార్యాలయంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సిసోడియాతో కలిసి తుపాను ప్రభావ పరిస్థితులను ఆమె ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. డిజాస్టర్ మేనేజ్ మెంట్ కార్యాలయంలో తుపాను ప్రభావంపై డిజిటల్ విధానంలో పరిశీలించారు. మత్స్యకారులు, రైతులు, గొర్రెల కాపరులు తుపాను ప్రభావం ఉన్నంత వరకూ ఎక్కడికి బయటికివెళ్లకూడదని హోం మంత్రి కోరారు.

### విజయనగరం జిల్లా ఇన్చార్జ్ మంత్రిగా హోం మంత్రి వంగలపూడి అనిత

ఏపీలోని జిల్లాలకు ఇన్‌ఛార్జి మంత్రులను నియమిస్తూ మంగళవారం ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాల్లో జరిగే అభివృద్ధి కార్యక్రమాలు, పాలనపరమైన వ్యవహారాలను సమీక్షించే నేపథ్యంలో హోం మంత్రి వంగలపూడి అనితకు విజయనగరం జిల్లా బాధ్యతలను అప్పగించారు. జిల్లాలకు సంబంధించిన సమగ్ర నివేదికలను ముఖ్యమంత్రికి తెలియజేయడం సహా పరిపాలన వ్యవహారాలను పర్యవేక్షించడంలో ఇన్చార్జ్ మంత్రులు బాధ్యత వహించనున్నారు.

# బీసీ రక్షణ చట్టం రూపకల్పన

- నేడు 8 మంది బీసీ మంత్రుల సమావేశం
- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



**అమరావతి,మహానాడు:**

బీసీలకు మేలు కలిగేలా సీఎం చంద్రబాబు నాయుడు మరో నిర్ణయం తీసుకోనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖా మంత్రి ఎస్ సవిత తెలిపారు. బీసీ డిక్లరేషన్‌లో భాగంగా బీసీ రక్షణ చట్టం రూపకల్పనపై ఎనిమిది మంది బీసీ మంత్రుల సమావేశం బుధవారం నిర్వహించనున్నట్లు మంత్రి వెల్లడించారు.

అమరావతిలోని రాష్ట్ర సచివాలయం అయిదో బ్లాక్ కాన్ఫరెన్స్ హాల్లో ఈ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు మంగళవారం మంత్రి సవిత ఒక ప్రకటన విడుదల చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం మాదిరిగా బీసీల రక్షణకు చట్టం చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో సీఎం చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారన్నారు. బీసీ డిక్లరేషన్ లోనూ రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ కూడా హామీ ఇచ్చిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ బీసీ రక్షణ చట్టం విధివిధానాల రూపకల్పనకు చంద్రబాబు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా బుధవారం మధ్యాహ్నం అమరావతి రాష్ట్ర సచివాలయంలో ఎనిమిదిమంది బీసీ మంత్రులు సమావేశమవుతున్నట్లు మంత్రి వెల్లడించారు.

తనతో పాటు మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, సత్య కుమార్ యాదవ్, అనగాని సత్యప్రసాద్, కొలుసు పార్థసారథి, సుభాష్, కొండపల్లి శ్రీనివాస్ పాల్గొంటున్నారని తెలిపారు. రాష్ట్ర హోం శాఖ మంత్రి అనిత కూడా ఈ సమావేశంలో పాల్గొంటున్నట్లు మంత్రి సవిత తెలిపారు.

బీసీ రక్షణ చట్టం విధివిధానాల రూపకల్పనపై ఈ సమావేశంలో చర్చిస్తామని, తీసుకున్న నిర్ణయాలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తామని వెల్లడించారు. త్వరలోనే బీసీ రక్షణ చట్టం అమలయ్యేలా సీఎం చంద్రబాబు నాయుడు కృతనిశ్చయంతో ఉన్నారని మంత్రి సవిత ఆ ప్రకటనలో తెలిపారు.

# కొనేవారు లేదు.. అమ్మేవాళ్లు గోళ్లు గిల్లుకుంటున్నారు

- తెలుగు రాష్ట్రాల్లో రియల్ ఎస్టేట్‌కు తెగులు
- కూటమి ప్రభుత్వం వచ్చినా ఏపీలో పుంజుకోని 'రియల్' వ్యాపారం
- అమరావతిలో భూముల ధరలు పెంచేయడమూ ఓ కారణమే
- ఇంకా మొదలుకాని రాజధాని నిర్మాణ పనులు
- హైడ్రా దెబ్బకు తెలంగాణలో 'రియల్ 'కుదేలు

**(పులగం సురేష్)**



రెండు తెలుగు రాష్ట్రాల్లో రియల్ ఎస్టేట్ దారుణంగా దెబ్బతినింది. ఇటు ఆంధ్రప్రదేశ్, అటు తెలంగాణలోనూ రియల్ వ్యాపారం చతికలపడిపోయింది. అపార్ట్‌మెంట్లు కొనుగోలు చేసే వారు లేరు. అలాగే ఇళ్ల స్థలాలను కూడా కొనుగోలు చేయడానికి ముందుకు రావడం లేదు. అయితే దీనికి అనేక కారణాలు ఉన్నాయంటున్నారు.

సహజంగా హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ ఎప్పుడూ పెరగడమే కానీ, తగ్గడం అనేది ఉండదు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా కూటమి ప్రభుత్వం ఏర్పాటు కావడంతో, రాజధాని అమరావతిలో రియల్ ఎస్టేట్ వ్యాపారం విపరీతంగా జరుగుతుందని భావించారు. కానీ రెండు రాష్ట్రాల్లో పెద్దగా లావాదేవీలు జరగడకపోవడం దీనికి అద్దం పడుతుంది.

తెలంగాణలోని హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ పడిపోవడానికి కారణం కూల్చేవేతలేనని చెప్పాలి. హైడ్రా సంస్థ ఏర్పాటుతో కాల్వలు, చెరువులు, నాలాలపై నిర్మాణాలను హైడ్రా తొలగిస్తుండటంతో ఫ్లాట్లను కొనుగోలు చేయడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. అన్నీ సక్రమంగానే ఉన్నప్పటికీ ఎక్కడో ఒక అనుమానం.

తాము కొనుగోలు చేసిన స్థలమైనా, విల్లా అయినా, అపార్ట్‌మెంట్ అయినా ఎఫ్‌టీఎల్ లేదా బఫర్ జోన్ పరిధిలో ఉంటుందేమోనన్న భయంతో కొనుగోళ్లు నిలిచిపోయాయంటున్నారు. రిజిస్ట్రేషన్లు కూడా చాలా తక్కువగా జరుగుతున్నాయి. మామూలుగా అయితే హైదరాబాద్‌లో ఎలాంటి అవాంతరాలు వచ్చినా భూముల కొనుగోళ్లు, అమ్మకాలు నిత్యం జరుగుతుంటాయి. రిజిస్ట్రేషన్ ద్వారా సర్కార్ ఖజానాకు పెద్ద యెత్తున ఆదాయం కూడా లభిస్తుంది.

గత కొద్దిరోజులుగా జరుగుతున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకుని, రియల్ వ్యాపారం మందగించిందని వ్యాపారులు చెబుతున్నారు. హైదరాబాద్ లో నిర్మించిన అనేక అపార్ట్‌మెంట్లు కొనేవారు లేక ఖాళీగా ఉన్నాయి. తక్కువ ధరకు ఇస్తామన్నా కొనడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. దీంతో తాము వడ్డీకి అప్పులు తెచ్చి అపార్ట్‌మెంట్లు నిర్మించామని, ఇప్పుడు కొనుగోలు చేసే వారు లేక పోవడంతో తీవ్ర నష్టం వాటిల్లితుందని రియల్ ఎస్టేట్ వ్యాపారులు చెబుతున్నారు.

అనేక ఆఫర్లు ప్రకటిస్తున్నప్పటికీ ప్రజలు కొనుగోలుకు మొగ్గు చూపడం లేదు. కొంత కాలం ఆగిన తర్వాత కొనుగోలు చేయవచ్చన్న ధోరణిలో ప్రజలు ఉన్నారు. అలాగే అనేక ప్రాంతాల్లో ఖాళీ స్థలాలు కూడా ఉన్నాయి. వాటిని కొనుగోలు చేయడానికి కూడా ఎవరూ ముందుకు రావడం లేదు. ఒకటి ఖరీదు ఎక్కువగా ఉండటం, మరొకటి హైడ్రాతో పాటు తెలియని భయం వెంటాడటమే.

ఆంధ్రప్రదేశ్‌లోని రాజధాని అమరావతిలోనూ సేమ్ సిట్యుయేషన్ నెలకొని ఉంది. కొత్తగా ఏర్పాటయిన చంద్రబాబు ప్రభుత్వం, అమరావతి నిర్మాణానికి నిధులు కేట్లాయిస్తున్నా ఇక్కడ కొనేవారు లేరు. దీనికి ప్రధాన కారణం అమరావతి చుట్టు పక్కల ప్రాంతాల్లో భూముల ధరలు ఒక్కసారిగా పెంచేశారు. గత ప్రభుత్వ హయాంలో కోటి రూపాయలు ఎకరా ఉన్న భూమిని ఇప్పుడు మూడు నుంచి నాలుగు కోట్ల రూపాయలు ధర పలుకుతుండటంతో కొనుగోలు చేయడానికి జంకుతున్నారు. దీంతో పాటు మరొక అనుమానం కూడా కొనుగోలుదారులను పట్టిపీడిస్తుంది. ఈ ప్రభుత్వం మారి కొత్త ప్రభుత్వం వస్తే మన పరిస్థితి ఏంటన్న ఆలోచన కూడా వెనక్కు లాగుతుంది. వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానులంటూ ప్రతిపాదన చేయడంతోనే, గతంలో ఐదేళ్లు అమరావతిలో భూముల ధరలు పడిపోయాయి. అప్పటి నుంచి కొత్త ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు కావస్తున్నా, మీడియాలో హైప్ కనిపిస్తుందని కానీ, వాస్తవానికి కొనుగోళ్లు జరగడం లేదు.

మరొక కారణం ఇంకా రాజధాని అమరావతి నిర్మాణ పనులు ప్రారంభం కాకపోవడం. భవన నిర్మాణ రంగం పూర్తిగా దెబ్బతినింది. ఇసుక కొరత కూడా ఒక కారణ మని రియల్ ఎస్టేట్ వ్యాపారులు చెబుతున్నారు. దీంతో పాటు భూములపై కొందరి నియంత్రణ ఉండటంతో కూడా కొనుగోళ్లు జరగడం లేదని చెబుతున్నారు.

రియల్ ఎస్టేట్ రంగం దారుణంగా పడిపోవడానికి ప్రధాన కారణం విశ్వాసం లేకపోవడమే. ప్రభుత్వాలు మారినప్పుడల్లా విధానాలు మారడం వల్ల కూడా ఆ దెబ్బ రియల్ ఎస్టేట్‌పై పడింది. దీంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో భూములు, అపార్ట్‌మెంట్లు కొనేవారు తక్కువయ్యారు. ఒకరు అరా మాత్రం కొద్దిగారేటు తక్కువగా వస్తే కొనుగోలు చేస్తున్నారు.

మరి ఎంతకాలం ఈ పరిస్థితి ఉంటుందో చెప్పలేమని, అప్పటివరకూ తాము ఈగలు తోలుకోవడమేనంటూ రియల్ వ్యాపారులు వాపోతున్నారు. ఇలా రెండు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు మారినా రియల్ ఎస్టేట్ వ్యాపారం మాత్రం దారుణంగా పడిపోయిందన్న లెక్కలు వినపడుతున్నాయి.

జనం గుండె చప్పుడు

# మహానాడు

4

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 16, అక్టోబర్ 2024 ||


## అబ్దుల్ కలాం బోధనలు ఆదర్శం

- డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మహానాడు: సాధారణ కుటుంబంలో పుట్టి అసాధారణ ప్రజ్ఞాపాటవాలతో భారతదేశపు మిస్సైల్ మ్యాన్‌గా పేరు పొందిన భారతరత్న అబ్దుల్ కలామ్ బోధనలు.. "కలలు కనండి...వాటిని సాకారం చేసుకోండి" వంటివి భావితరాలకు ఎప్పటికీ మార్గదర్శంగా ఉంటాయని టీడీపీ దర్శి ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. భారత 11వ రాష్ట్రపతి, క్షిపణి శాస్త్రవేత్త ఏ.పి.జె. అబ్దుల్ కలామ్ 93వ జయంతి మంగళవారం దర్శి నగర పంచాయతీ ఆఫీస్ లో జరిగింది.

ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొని, కలాంకు ఘననివాళి అర్పించి కేక్ కట్ చేసి, మాట్లాడారు. అనంతరం ప్రపంచ చేతి పరిశుభ్రత దినోత్సవాన్ని పురస్కరించుకుని శుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి దర్శి నగర పంచాయితీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మండల స్పెషల్ ఆఫీస్ మెప్మా పీడీ రవికుమార్, నగర పంచాయతీ కమిషనర్ మహేష్, పంచాయతీ కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### సినిమా టికెట్ ధరలు ఫ్లెక్సిబుల్ విధానంలో ఉంటేనే

## చిత్ర పరిశ్రమకు మేలు

- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి వివరించిన ఫిల్మ్ ఛాంబర్ మాజీ అధ్యక్షులు, పూర్ణా పిక్చర్స్ ఎండీ గ్రంధి విశ్వనాథ్



అమరావతి,మహానాడు:
'తెలుగు చిత్ర పరిశ్రమకు ఓటీటీతోపాటు సినిమా టికెట్ ధరల విషయంలోనూ ఇబ్బందులు ఉన్నాయి. సినిమా టికెట్ ధరల విషయంలో ఫ్లెక్సిబుల్ విధానం తీసుకురావాలి. ఈ విధానం ఇతర రాష్ట్రాల్లో కూడా అమలులో ఉంది. ఈ అంశాన్ని పరిశీలించాల'ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి ఆంధ్ర ప్రదేశ్ ఫిల్మ్ ఛాంబర్ మాజీ అధ్యక్షులు, పూర్ణా పిక్చర్స్ ఎండీ గ్రంధి విశ్వనాథ్ విజ్ఞప్తి చేశారు.

మంగళవారం రాత్రి పవన్ కళ్యాణ్‌తో విశ్వనాథ్ భేటీ అయ్యారు. పూర్ణా పిక్చర్స్ శత వసంతాల సావనీర్ ప్రతిని పవన్ కళ్యాణ్ కి అందజేశారు. ఈ సందర్భంగా గ్రంధి విశ్వనాథ్ మాట్లాడుతూ "ఓటీటీలు మాత్రమే కాదు. సినిమా టికెట్ ధరలు ఎక్కువ ఉండటం కూడా సమంజసంగా లేదు అనే భావన కూడా పేద ప్రజలను సినిమాకు దూరం చేస్తోంది. సినిమా రంగాన్ని బతికించడానికి ఫెక్సిబుల్ రేట్ల విధానం తీసుకొస్తే బాగుంటుంది.

దీనిపై ఆలోచన చేయాలి. తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక సహా ఇతర రాష్ట్రాల్లో ఈ విధానం అమల్లో ఉంది. కనిష్ఠ, గరిష్ఠ రేట్లను ప్రకటిస్తే సినిమా స్థాయిని బట్టి ఫెక్సిబుల్ రేట్ల విధానంలో ధరలు నిర్ణయించుకుంటారు. చిన్న సినిమాలకు ఈ విధానం వల్ల మంచి కలుగుతుంది. ప్రేక్షకులు కూడా సినిమా హాల్ కు వస్తారు. దీని వల్ల అన్ని స్థాయిల చిత్రాలకు మేలు కలుగుతుంది" అని వివరించారు. ఈ సూచనలు విన్న పవన్ కళ్యాణ్ సానుకూలంగా స్పందించి ఈ వివరాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు.

## రెసిడెన్షియల్ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించాలి

- కార్యదర్శులు పూర్తి బాధ్యత వహించి, పాఠశాలలు సందర్శించాలి
- మెస్ చార్జీల పెంపుపై త్వరితగతిన కసరత్తు పూర్తి చేయండి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

హైదరాబాద్,మహానాడు:
ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కమల్లు అన్నారు. మంగళవారం బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాసంస్థల కార్యదర్శులతో ఆయన ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు.

బోధన జరుగుతున్న తీరుపై నిపుణులతో పర్యవేక్షణ జరిపించి ఉపాధ్యాయులకు అవసరమైన సూచనలు, సలహాలు ఇప్పించాలని కోరారు. విద్యార్థుల మెస్, కాస్మోటిక్స్ బిల్లులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు చెల్లిస్తున్నాం.. అధికారులు ఈ విషయాలకే పరిమితం కాకుండా బోధనలో నాణ్యతను పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

టీచింగ్, లెర్నింగ్, మెటీరియల్ (TLM) వినియోగం పెంచండి, కంప్యూటర్లు, సైన్స్ ఇతర ల్యాబ్ల వినియోగాన్ని విస్తృతం చేయాలని ఆదేశించారు. రెసిడెన్షియల్ విద్యాసంస్థల సెక్రటరీలు క్షేత్రస్థాయిలో ఉండాలి, ప్రతిరోజు ఒక పాఠశాలను పరిశీలించాలి, వెళ్ళామా, వచ్చామా అన్న పద్ధతిలో కాకుండా సగం పూట అక్కడే ఉండి అన్ని రకాల విషయాలను సమీక్షించాలని ఆదేశించారు.

నెలాఖరులోగా కార్యదర్శులు ఎన్ని విద్యాసంస్థలను సందర్శించారు, ఏ ఏ అంశాలను గమనించారు, ఏ చర్యలు చేపట్టారు నివేదిక ఇవ్వాలని అన్నారు. కార్యదర్శులు పర్యటించి సమస్యలు పరిష్కరించడం ద్వారా సిబ్బందికి భరోసా ఏర్పడుతుంది అన్నారు.



ప్రధానంగా అద్దె భవనాల్లో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అద్దె భవనాల యజమాలతో మాట్లాడి ఒప్పందం మేరకు విద్యాసంస్థ భవనంలో అన్ని సౌకర్యాలు కల్పించేలా నేను వెంటనే చర్యలు చేపట్టాలని కార్యదర్శులను ఆదేశించారు. అద్దె భవనాల కిరాయి బిల్లుల పెండింగ్లపై సమీక్షించి.. నిధుల విడుదలకు వెను వెంటనే ఆదేశాలు జారీ చేశారు

పభుత్వ రెసిడెన్షియల్ విద్యాసంస్థలను సందర్శించాలని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు సమాచారం అందించాం, వారు విజిట్ చేసిన సమయంలో స్థానికంగా ఉన్న సమస్యలపై నేరుగా రెసిడెన్షియల్ విద్యాసంస్థల కార్యదర్శిలనే ప్రశ్నిస్తారన్న విషయాన్ని గమనంలో పెట్టుకోవాలని తెలిపారు.

పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లోని విద్యార్థుల మెస్ చార్జీలు పెంచాలని ఓ నిర్ణయం తీసుకున్నాం. ఈ క్రమంలో సంబంధిత అధికారులు సమావేశమై అన్ని రకాల అంశాలను పరిశీలించి మెస్ ఛార్జీల పెంపుపై త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మెస్ చార్జీలతో పాటు కాస్మోటిక్స్, టూటర్ల చార్జీల పెంపు పైన నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు.

సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం, ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్, రెసిడెన్షియల్ పాఠశాలల సెక్రటరీలు సైదులు, తఫ్సీల్ ఇక్బాల్, సీతాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ, కూటమి నాయకులకే సంపద సృష్టి

- అదే మద్యం పాలసీ. వైన్‌షాప్‌ల కేటాయింపు
- మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ఫైర్

విశాఖపట్నం,మహానాడు:
చంద్రబాబు ఎన్నికల ముందు సంపద సృష్టి అని చెప్పారని, అంటే రాష్ట్రానికి సంపద సృష్టిస్తారని అందరూ అనుకున్నారని.. కానీ మద్యం పాలసీ, వైన్‌షాప్‌ల కేటాయింపు చూసిన తర్వాత, వాస్తవ పరిస్థితి అందరికీ అర్థమైందని మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు.

ఎన్నికల ముందు చంద్రబాబు చెప్పిన సంపద సృష్టికి అర్థం.. కేవలం తెలుగుదేశం పార్టీతో పాటు, కూటమి నాయకులకు మాత్రమే సంపద సృష్టించడం అన్నట్లుగా తేలిందని ఆయన వెల్లడించారు. ఆ దిశలోనే నిన్న జరిగిన మద్యం షాప్‌ల కేటాయింపుల్లో అన్ని చోట్ల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, కూటమి ప్రజా ప్రతినిధులకు ఎక్కువ షాప్‌లు దక్కాయని గుర్తు చేశారు.

'రాష్ట్రంలో పెద్ద కుంభకోణం జరిగింది. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి, తెలుగుదేశం నాయకుల ఆదాయం పెంచడమే లక్ష్యంగా మద్యం పాలసీ ఉంది. అందుకు అనుగుణంగానే వైన్‌షాప్‌ల కేటాయింపు కూడా జరిగింది' అని గుడివాడ అమర్‌నాథ్ స్పష్టం చేశారు. 2019లో తాము అధికారంలోకి రాగానే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 43 వేల బెల్టుషాప్‌లు రద్దు చేశామని, అలాగే 4500 వైన్‌షాప్‌లు ఉంటే, వాటిని 2900కి తగ్గించామని.. ఆ విధంగా పేద కుటుంబాలను రక్షించి, వారిని మద్యం బారి నుంచి కాపాడాలని చూశామని చెప్పారు.

నాడు వాలంటీర్ల ద్వారా ఇంటింటికీ ప్రభుత్వ



సేవలు అందిస్తే, ఇప్పుడు చంద్రబాబు ఇంటింటికీ మద్యం పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టారని.. రానున్న రోజుల్లో వీధికో బెల్టు షాప్ ఉంటుందని, అలాగే ఇంటికే మద్యం సరఫరా మొదలుపెడతారని తెలిపారు. కీలకమైన విద్య, వైద్య రంగాలను పూర్తిగా పక్కన పెట్టేసి, వాటికి బదులు మద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని ఆక్షేపించారు.

అందుకే వెంటనే మద్యం పాలసీ రద్దు చేయాలని డిమాండ్ చేసిన మాజీ మంత్రి, ప్రభుత్వం నిర్ణయం మార్చుకోకపోతే, ప్రజల పక్షాన పోరాడతామని ప్రకటించారు. మద్యంపై పేదప్రజలు కూడా తప్పకుండా తిరగబడతారని ఆయన అన్నారు.

### వారాల పాటు కుటుంబాలకు దూరం చేయడమేనా

## మీరు పోలీసులకు ఇచ్చిన దసరా, దీపావళి కానుక?

- పాత విధానం ప్రకారమే 15 రోజుల టీఏ ఇవ్వాలి
- పెండింగ్‌లో ఉన్న టిఏ, ఎస్ఎల్, జిపిఎఫ్ లను వెంటనే విడుదల చేయాలి
- రూల్స్ మార్చుతూ పోలీసు సోదరుల పట్ల కర్కశంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన మాజీ మంత్రి హరీష్ రావు



హైదరాబాద్,మహానాడు:
పోలీస్ కానిస్టేబుల్ లకు జరుగుతున్న శ్రమదోపిడి గురించి నాడు అసెంబ్లీలో మాట్లాడిన రేవంత్ రెడ్డి, అధికారంలోకి వచ్చాక ఊసరవెల్లిలా శ్రమ దోపిడీ విధానాన్ని అమలు చేస్తున్నారు. టిఎస్ఎస్పీ కానిస్టేబుళ్ళు 15 రోజులకు ఒకసారి బదులు నెలకు ఒకసారి ఇంటికి వెళ్లేలా లీవ్ మాన్యువల్ మార్చడం దుర్మార్గం.

వారాల పాటు కుటుంబాలకు దూరం చేయడమేనా మీరు పోలీసులకు ఇచ్చిన దసరా, దీపావళి కానుక. హోం మంత్రిగా, ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి గారూ?

టిఎస్ఎస్పీ కానిస్టేబుళ్లకు నెలకొకసారి లీవు విధానం అమలు చేయకుండా, ప్రస్తుత విధానాన్ని కొనసాగించాలని బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. బిఆర్ఎస్ ప్రభుత్వం సివిల్, ఏఆర్ ఇతర విభాగాల పోలీసులకు 15 రోజుల టిఏ ఇచ్చేది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏడు రోజులకు దాన్ని కుదించింది. వారి పొట్ట కొట్టకుండా పాత విధానం ప్రకారమే 15 రోజుల టీఏ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం.

పెండింగ్‌లో ఉన్న టిఏ, ఎస్ఎల్, జిపిఎఫ్ లను వెంటనే విడుదల చేయాలి. రాష్ట్ర వ్యాప్తంగా పోలీసుల సరెండర్ లీవ్ ఎన్‌క్యాష్మెంట్ పెండింగ్ డబ్బులు చెల్లించాలి. రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే క్లియర్ చేయాలి. సివిల్ పోలీసులు వినియోగించే వాహనాల డీజిల్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి.

కెసిఆర్ ప్రభుత్వం పోలీస్ స్టేషన్ నిర్వహణ కోసం మండల పోలీసు స్టేషన్ కు 25,000 పట్టణానికి 50,000 హైదరాబాదులో అయితే 75,000 ఇచ్చేవారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి పోలీస్ స్టేషన్ నిర్వహణ కోసం నిధులు విడుదల చేయడం లేదు.

దానివలన పోలీసులు, పోలీస్ స్టేషన్ వెళ్ళే ప్రజలపై భారం పడుతున్నది. ఈ నిధుల విడుదల కోసం సిఐలు ప్రభుత్వం వద్ద పైరవీలు చేసే దుస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా కళ్లు తెరిచి పోలీస్ స్టేషన్ల నిర్వహణ కోసం నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

## గురుకులాలకు అద్దెలు ఇంకెప్పుడు చెల్లిస్తారు?

- పది నెలలుగా పెండింగ్‌లో ఉన్న గురుకులాల అద్దె చెల్లించండి
- మాజీ మంత్రి హరీష్ రావు



హైదరాబాద్,మహానాడు:
ప్రభుత్వం 10 నెలలుగా అద్దె చెల్లించకపోవడంతో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో యజమాని మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ కు తాళం వేసిన దుస్థితి. కాంగ్రెస్ పాలనలో గురుకులాల నిర్వహణ అధ్వాన్న స్థితికి చేరుకున్నదనడానికి ఇది మరొక నిదర్శనం. ముఖ్యమంత్రిగారు.. గురుకులాలకు అద్దెలు ఇంకెప్పుడు చెల్లిస్తారు? కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రోజురోజుకి దిగజారిపోతున్న విద్యావ్యవస్థ గురించి విద్యాశాఖ మంత్రిగా కూడా ఉన్న మీరు.. ఇంకెప్పుడు పట్టించుకుంటారు?



### అంగరంగ వైభవంగా

## సిరిమానోత్సవం..

విజయనగరం,మహానాడు:
ఉత్తరాంధ్ర కల్పవల్లి శ్రీపైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. సంప్రదాయానుసారం పాలధార, తెల్ల ఏనుగు, అంజలి రథం, బెస్తవారి వల ముందు నడవగా అమ్మవారి సిరిమాను ముమ్మార్లు పురవీధుల్లో ఊరేగింది.

సిరిమాను రూపంలో పైడితల్లి అమ్మవారు తన పుట్టినిల్లు అయిన కోటవద్దకు వెళ్లి రాజ కుటుంబాన్ని, ఉత్సవానికి హాజరైన అశేష జన వాహినిని ఆశీర్వదించారు. ఆలయ సిరిమాను పూజారి బంటుపల్లి వెంకట్రావు అమ్మవారికి ప్రతిరూపంగా సిరిమాను అధిరోహించి భక్తులకు ఆశీస్సులు అందించారు.

సిరిమాను రథం నడక మధ్యాహ్నం 3.43 గంటలకు ప్రారంభమై, సాయంత్రం 5.30 గంటలకు ముగిసింది. ఈ అపూర్వ ఘట్టాన్ని లక్షలాదిమంది భక్తులు తిలకించి పరవశించిపోయారు. పైడిమాంబకు భక్తులు జేజేలు పలికారు. రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు సిరిమాను రథం వెంట ఉండి ఆద్యంతమూ నడిపించారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్, జాయింట్ కలెక్టర్ ఎస్. సేతుమాధవన్ ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ.... ఎప్పటికప్పుడు సిబ్బందికి ఆదేశాలను జారీ చేస్తూ, ఉత్సవాన్ని సకాలంలో పూర్తి చేయడానికి కృషి చేసారు. అమ్మవారి సిరిమానోత్సవాన్ని పూసపాటి వంశీయులు, పైడితల్లి ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతి రాజు, ఎంఎల్ఏ అదితి విజయలక్ష్మి గజపతిరాజు, సుధా గజపతి, ఊర్మిళ గజపతి, ఇతర రాజ కుటుంబీకులు ఎప్పటిలాగే కోట బురుజు పైనుంచి తిలకించారు. వీరితోపాటు మంత్రి గుమ్మడి సంధ్యారాణి, విశాఖ ఎంపి భరత్, నెల్లిమర్ల ఎంఎల్ఏ లోకం నాగమాధవి, ఉండి ఎంఎల్ఏ ఆర్.రఘురామకృష్ణరాజు తదితర ప్రముఖులు సిరిమానోత్సవాన్ని వీక్షించారు. రాష్ట్ర శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ తమ కుటుంబంతో కలిసి డిసిసిబి వద్ద ఆసీనులై ఉత్సవాన్ని తిలకించారు.

జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, ఇతర పోలీసు అధికారులు బందోబస్తు ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు. జిల్లా యంత్రాంగం కృషి ఫలితంగా సిరిమానోత్సవం అత్యంత ఘనంగా, సంప్రదాయ బద్దంగా, ప్రశాంతంగా పూర్తయింది.

## దేశ రక్షణలోనూ రాజకీయాలా?

- బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి

హైదరాబాద్,మహానాడు:
దేశ భద్రతకు, రక్షణ శాఖకు సంబంధించి మరో ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు తెలంగాణకు రావడం శుభప్రదం. భారత నౌకాదళానికి సంబంధించిన వెరీ లో ఫ్రీక్వెన్సీ (వీఎల్ఎఫ్) కమ్యూనికేషన్ ట్రాన్స్ మిషన్ స్టేషన్ (రాడార్ సెంటర్) ఏర్పాటు కోసం ప్రాజెక్టుకు, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ చేతుల మీదుగా భూమిపూజ జరగడం సంతోషకరం.

వికారాబాద్ జిల్లా దామగుండం అటవీ ప్రాంతంలో స్ట్రాటజిక్ ప్లేస్ లో రాడార్ స్టేషన్‌కు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ శంకుస్థాపన చేయనున్నారు. తమిళనాడులోని తిరునెల్వేలిలో ఉన్న ఐఎన్ఎస్ కట్టబొమ్మన్ రాడార్ స్టేషన్ దేశంలోని మొట్ట మొదటిది. 1990 నుంచి అది నావికా దళానికి సేవలందిస్తోంది.

ఇప్పటికే అధునాతన వెరీ లో ఫ్రీక్వెన్సీ (VLF) నావల్ కమ్యూనికేషన్ స్టేషన్ తమిళనాడులోని తిరునెల్వేలి జిల్లాలో ప్రారంభించడం జరిగింది.దేశంలో రెండో వీఎల్ఎఫ్ కమ్యూనికేషన్ ట్రాన్స్‌మిషన్ స్టేషన్‌ను వికారాబాద్‌లో ఏర్పాటు చేయనుంది.షిప్స్, సబ్ మెరైన్ లకు సంబంధించి కమ్యూనికేషన్ సిస్టమ్ ఏర్పాటు చేస్తారు.

యుద్ధ సమయంలో, రెగ్యులర్ ప్రోగ్రామ్స్ లో ఓడలు, జలాంతర్గాముల్లోని సిబ్బందితో కమ్యూనికేషన్ చేసుకునేలా రాడార్ వ్యవస్థ ఏర్పాటు చేయనున్నారు. మన్మోహన్ సింగ్ హయాంలో 2010లో ఈ ప్రాజెక్టుకు ప్రతిపాదన వచ్చింది. ఆ తర్వాత అనేక రకాల అనుమతులు పొందడం జరిగింది.

2017 డిసెంబర్ 12వ తేదీన తెలంగాణ ప్రభుత్వానికి సంబంధించిన ఎన్విరాన్ మెంట్, ఫారెస్ట్, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలు అనుమతులు ఇస్తూ జీవో నెం. 44 ను విడుదల చేశారు.1100 హెక్టార్ల భూమిని హైదరాబాద్ ఫారెస్ట్ డివిజన్ లోని దామగుండం అటవీ ప్రాంతంలో భూమిని వెరీలో ఫ్రీక్వెన్సీ (వీఎల్ఎఫ్) కమ్యూనికేషన్ ట్రాన్స్ మిషన్ స్టేషన్ (రాడార్ సెంటర్) ఏర్పాటు కోసం ఇవ్వడం జరిగింది. ఈ ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ కుటుంబం బాధ్యతారహితంగా, రెండు నాల్కల ధోరణితో వ్యవహరిస్తోంది. ఇది బీఆర్ఎస్ దివాళాకోరుతనానికి నిదర్శనం. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు జీవోలు విడుదల చేసి, ప్రాజెక్టు పనులు మొదలు పెట్టగానే ,సికింద్రాబాద్ లోని బైసన్ పోలో ల్యాండ్ సెక్రటేరియట్ కోసం ఇవ్వాలని, అప్పుడే పంచనామా చేసి భూమి కేటాయిస్తామని చెప్పింది.

సెక్రటేరియట్ నిర్మాణానికి బైసన్ పోలో ల్యాండ్ ఇవ్వకూడదంటూ, ఇబ్బందులు వస్తాయని చాలామంది క్రీడాకారులు, పర్యావరణవేత్తలు రక్షణశాఖకు ఉత్తరాలు రాయడంతో పాటు కోర్టును ఆశ్రయించారు. బీఆర్ఎస్



అధికారంలో ఉన్నపుడు ఒకమాట.. ప్రతిపక్షంలో ఉన్నపుడు మరోమాట మాట్లాడటం అలవాటే.

దేశ భద్రత, రక్షణ విషయంలో బీఆర్ఎస్ పార్టీ మొదటి నుంచి బాధ్యతారహితంగా వ్యవహరిస్తుంది. మాజీ సీఎం కేసీఆర్ గతంలో చైనా సైనికులతో ఘర్షణలో, భారత సైనికులు పారిపోయి వచ్చారంటూ దేశ భద్రత గురించి అనుచితంగా వ్యాఖ్యలు చేశారు.

పాకిస్తాన్ పై భారత్ సర్జికల్ స్ట్రయిక్స్‌పై ఆధారాలు, సాక్ష్యాలు ఏవి అంటూ బీఆర్ఎస్ నాయకులు బాధ్యతారాహితంగా మాట్లాడారు. దేశ రక్షణకు సంబంధించి కార్యక్రమాలను ఏ పౌరుడు కూడా వ్యతిరేకించడం సరి కాదు. భారత రక్షణశాఖకు సహకరించాల్సిందిపోయి, తమకు ఇష్టం లేదంటూ దేశ భద్రత, సమగ్రతకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామంటూ కేసీఆర్, కేటీఆర్ మాట్లాడుతున్నారు. ఈ వ్యాఖ్యలను సభ్యసమాజం ఖండించాలి. గత 14 సంవత్సరాల క్రితమే దామగుండంలో రాడార్ స్టేషన్ ఏర్పాటు కోసం నిర్ణయం తీసుకోవడం జరిగింది. దామగుండం అటవీ ప్రాంతంలో చెట్లు, రక్షణ కోసం రూ.130 కోట్లు అటవీశాఖకు రక్షణశాఖ కేటాయించింది. 209 ఎకరాల్లో కొంత ప్రాంతంలో మాత్రమే రాడార్ వ్యవస్థలో పనిచేసే నేవీ సిబ్బందికి అకామిడేషన్ ఏర్పాటు చేస్తారు. అయితే, కొందరు ఈ విషయంలో చెట్లు నరికివేస్తున్నారని అసత్య ప్రచారం చేస్తున్నారు.

మరికొందరు దామగుండ రామలింగేశ్వర స్వామి ఆలయానికి భక్తులను వెళ్లనివ్వరంటూ తప్పుడు ప్రచారం చేయడం సబబు కాదు. దామగుండ రామలింగేశ్వర స్వామి ఆలయానికి మరిన్ని సౌకర్యాలు కల్పించేలా రక్షణశాఖతో సంప్రదిస్తాం. గుడి విషయంలో అవాస్తవాలు ప్రచారం చేయవద్దని కోరుతున్నా. పర్యావరణ పరిరక్షణ, అడవులను, పచ్చదనాన్ని పెంపొందించడంలో భారతదేశం అగ్రభాగాన ఉంది. ఎక్కడ మిలటరీ ఉంటుందో.. అక్కడ పచ్చదనాన్ని పెంపొందిస్తారు. సైనికులు వేసుకునే యూనిఫాం గ్రీన్. రక్షణ శాఖ సైనికులు గ్రీనరీతో మమేకమై అటవీ బిడ్డలతో మమేకమై, ప్రాణాలకు తెగించి దేశ రక్షణ కోసం పనిచేస్తారు.

ఈ ప్రాజెక్టు విషయంలో ఆందోళన చేస్తామంటున్న కేటీఆర్.. గతంలో ఉన్న తమ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన చేస్తామన్నట్లుగానే భావించాలి. గతంలో అనేక జీవోలు జారీ చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమే. 2017 సంవత్సరంలోనే ప్రాజెక్టుకు సంబంధించి, అనేక ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగిన తర్వాత అన్ని అనుమతులు పొందడం జరిగింది.

జాతీయ రహదారులు, రైల్వేలైన్లు, ఇరిగేషన్ ప్రాజెక్టులు, మొదలగు ప్రాజెక్టులు ప్రారంభిస్తున్నపుడు అడవులకు నష్టం కలగకుండా మొక్కలను నాటేలా, కంపా నిధులతో ప్రి ప్లాంటేషన్ చేసేలా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది.

14 సంవత్సరాల తర్వాత అనేక రకాల సంప్రదింపులు, చర్చలు జరిగిన తర్వాత, అన్ని అనుమతులు పొందిన తర్వాత తెలంగాణకు సంబంధించిన కొందరు ఆందోళనలు చేయడం ఏమాత్రం సరికాదు.

సర్జికల్ స్ట్రయిక్స్, ఎయిర్ స్ట్రయిక్స్ జరిగిన సందర్భంలో 4 కోట్ల మంది తెలంగాణ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. అయితే వెరీ లో ఫ్రీక్వెన్సీ (వీఎల్ఎఫ్) కమ్యూనికేషన్ ట్రాన్స్ మిషన్ స్టేషన్ నిర్మాణం విషయంలో కొంతమంది స్వార్థ రాజకీయాలతో, దుందుడుకు విధానాలతో వ్యవహరిస్తున్నారు.

లక్షా 95 వేల చెట్లు ఉన్నాయని గుర్తించడం జరిగింది. ఇందులో కేవలం 1500 చెట్లను రీలొకేట్ చేస్తారు. దీనికి సంబంధించిన రిపోర్టును అటవీశాఖకు ఇవ్వడం జరిగింది. కానీ, కేవలం తమ రాజకీయ అస్థిత్వం కోసం ప్రజల్లో తప్పుడు ప్రచారం చేయడం సరికాదు.

ఇప్పటికే కంటోన్మెంట్, డీఆర్ డీఓ, డీఆర్డీఏ, భారత డైనమిక్ లిమిటెడ్, ఎయిర్ ఫోర్స్ బేస్ వంటి డిఫెన్స్ కు సంబంధించి అనేక ప్రాజెక్టులు తెలంగాణలో ఏర్పాటు చేసుకున్నాం. ఇప్పుడు నేవీ బేస్ సెంటర్ తెలంగాణకు రావడం సంతోషకరమైన విషయం.

భారత నౌకాదళానికి సంబంధించిన వెరీ లో ఫ్రీక్వెన్సీ (వీఎల్ఎఫ్) కమ్యూనికేషన్ ట్రాన్స్ మిషన్ స్టేషన్ (రాడార్ సెంటర్) ఏర్పాటుతో అనేక ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి.

దేశ రక్షణ విషయంలో, దేశ సైనికుల విషయంలో రాజకీయాలు చేయకూడదని బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను కోరుతున్నాను.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 16, అక్టోబర్ 2024

## జిల్లాలకు ఇన్‌ఛార్జీలు

- ఏపీ సర్కారు కీలక నిర్ణయం

**అమరావతి, మహానాడు:** ఆంధ్రప్రదేశ్ లోని ఎన్డీయే సర్కారు మరో కీలక నిర్ణయం తీసుకుంది. 26 జిల్లాలకు ఇన్‌ఛార్జ్ మంత్రులను మంగళవారం నియమించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుభవం, ఇతర సమీకరణాల ఆధారంగా ఆయా జిల్లాలకు ఇన్‌ఛార్జ్ మంత్రులను నియమించారు. కొందరికి రెండేసి జిల్లాలను అప్పగించారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది.

- విజయనగరం - అనిత
- శ్రీకాకుళం - కొండపల్లి శ్రీనివాస్
- పార్వతీపురం మన్యం, కోనసీమ - అచ్చెన్నాయుడు
- విశాఖ - బాలవీరాంజనేయస్వామి
- అల్లూరి - సంధ్యారాణి
- అనకాపల్లి - కొల్లు రవీంద్ర, కాకినాడ - నారాయణ
- కర్నూలు, తూ.గో - నిమ్మల రామానాయుడు
- పల్నాడు, ప.గో - గొట్టిపాటి రవికుమార్
- ఎన్టీఆర్ జిల్లా - సత్యకుమార్
- కృష్ణా - వాసంశెట్టి సుభాష్
- గుంటూరు - కందుల దుర్గేష్
- బాపట్ల - పార్థసారథి
- ప్రకాశం - ఆనం రామనారాయణరెడ్డి
- నెల్లూరు - ఫరూఖ్
- నంద్యాల - పయ్యావుల కేశవ్
- అనంతపురం - టీజీ భరత్
- శ్రీసత్యసాయి, తిరుపతి - అనగాని సత్యప్రసాద్
- కడప - సవిత, అన్నమయ్య - బీసీ జనార్దన్ రెడ్డి
- ఏలూరు - నాదెండ్ల మనోహర్
- చిత్తూరు - రాంప్రసాద్‌రెడ్డి



## మంత్రి సురేఖకు అమ్మవారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేత

**హైదరాబాద్, మహానాడు:** అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటైన జోగులాంబ అమ్మవారి దేవస్థానంలో దసరా శరన్నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకుని ఉదయాస్తమ సేవలో భాగంగా నిర్వహించిన నవ చండీయాగ రక్షను ఆలయ అర్చకులు కొండా సురేఖకి అందించారు. హైదరాబాద్ జూబ్లిహిల్స్ లోని మంత్రి నివాసంలో మంగళవారం అర్చకులు మంత్రి సురేఖకి అమ్మవారి తీర్థప్రసాదాలను, శేషవస్త్రాలను అందించి, వేదాశీర్వచనం చేశారు. జోగులాంబ అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడం పట్ల ఈవో పురేందర్ కుమార్, ఇతర సిబ్బందిని మంత్రి సురేఖ అభినందించారు.



**రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా, మంగళవారం ఆత్మకూరు మండలం, బి.యాలేరు పంచాయతీ కేంద్రంలో రూ.36 లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్లకు, 9.20 లక్షలతో నిర్మించే ఎనుముల షెడ్స్ (క్యాటిల్ ఫార్మ్స్) కు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.**



**పెదకూరపాడు మండలం గారపాడులో మంగళవారం జరిగిన పల్లె పండుగ కార్యక్రమంలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు. 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు, డ్రైనేజీ, రెండు లక్షల రూపాయలతో నిర్మించనున్న గోకులం షెడ్డులకు శంకుస్థాపన చేశారు.**



**ఫోర్బ్స్ ఫౌండేషన్ అధినేత శివ కృష్ణ గౌడ్ భారతీయ జనతా పార్టీ(బీజేపీ)లో చేరారు. దశాబ్ద కాలంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆయన మంగళవారం రాష్ట్ర మంత్రి సత్య కుమార్ సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు.**

## మంత్రి కొండా ఫొటోలు మార్ఫింగ్ చేసిన ఇద్దరి అరెస్ట్

**- సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేసిన ఎంపి రఘునందన్ రావు**

**హైదరాబాద్,మహానాడు:** మంత్రి కొండా సురేఖ, బీజేపీ నేత, మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఫొటోల మార్ఫింగ్ కేసులో పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. మెదక్ జిల్లాలో పాల్గొన్న ఓ కార్యక్రమంలో కొండా సురేఖ మెడలో రఘునందన్ రావు మర్యాదపూర్వకంగా ఓ చేనేత కండువాను వేశారు. దీనిని ఎడిట్ చేసిన నిందితులు అసభ్యకరరీతిలో పోస్ట్ చేశారు. దీంతో రఘునందన్ రావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారణ జరిపిన పోలీసులు.. నిజామాబాద్ జిల్లా కోనాపూర్‌కు చెందిన మాజీ సర్పంచ్ దేవన్న, జగిత్యాల జిల్లా రాయికల్‌కు చెందిన ప్రముఖ వ్యాపారి మహేశ్‌ను అరెస్ట్ చేశారు.

## ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాలి

**- మాజీ మంత్రి హరీష్ రావు**

**హైదరాబాద్,మహానాడు:** హై సెక్యూరిటీ ప్రాంతంగా చెప్పుకునే గచ్చిబౌలిలో సాఫ్ట్వేర్ ఉద్యోగినిపై అత్యాచారం జరగటం ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాల్సిన పరిస్థితి. కాంగ్రెస్ పాలనలో అత్యాచారాలు, హత్యలు నిత్యకృత్యం అయ్యాయి. నేరాల రేటు గణనీయంగా పెరిగింది. రాష్ట్రంలో శాంతి భద్రతలు రోజురోజుకు క్షీణిస్తున్నా ప్రభుత్వానికి కనీస పట్టింపు లేదు. హోంమంత్రిగా కూడా ఉన్న ముఖ్యమంత్రి ఒక్క నాడు సమీక్ష చేయడం లేదు. మహిళా భద్రతకు చిరునామాగా ఉన్న తెలంగాణలో, ఇలాంటి ఘటనలు వరుసగా జరగటం ఆందోళనకరం. అత్యాచార బాధితురాలికి భరోసా కల్పించాలని, నిందితులను గుర్తించి కఠిన శిక్ష పడేలా చేయాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా మహిళా భద్రత పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని ప్రభుత్వాన్ని మరోసారి డిమాండ్ చేస్తున్నాం.

## గ్రామసభల్లో చేసిన తీర్మానాలు
# పల్లె పండుగ కార్యక్రమంలో అమలు

- నిడదవోలు నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో "పల్లె పండుగ వారోత్సవాలు" కార్యక్రమంలో పాల్గొని దాదాపు రూ.3 కోట్ల విలువైన 50కి పైగా వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి దుర్గేష్

**నిడదవోలు,మహానాడు:** గ్రామసభల్లో చేసిన తీర్మానాలు పల్లె పండుగ కార్యక్రమంలో అమలు చేస్తామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం నిడదవోలు రూరల్, ఉండ్రాజవరం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించిన మంత్రి దుర్గేష్ దాదాపు రూ.3 కోట్ల విలువైన 50కి పైగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అందులో భాగంగా విజ్జేశ్వరంలో రూ.35.15 లక్షలతో 10 పనులు, కలవచర్లలో రూ. 26.35 లక్షలతో 3 పనులు, జీడిగుంటలో రూ.18.25 లక్షలతో 3 పనులు, కోరుపల్లిలో రూ. 32 లక్షలతో 15 పనులు, పెండ్యాలలో రూ. 36.31 లక్షలతో 6 పనులు, మునిపల్లిలో రూ.19.36 లక్షలతో 3 పనులు, శెట్టిపేటలో రూ.35.26 లక్షలతో 4 పనులు, తాళ్లపాలెంలో రూ.25.76 లక్షలతో 5 పనులు, ఉండ్రాజవరం మండలంలోని వెలివెన్నులో రూ. 54.20 లక్షలతో 9 పనులకు మంత్రి దుర్గేష్ శంకుస్థాపన చేశారు. అంతేగాక గోపవరం గ్రామంలో "మన బడి-మన భవిష్యత్" క్రింద మండల పరిషత్ పాఠశాలలో నిర్మించనున్న అదనపు తరగతి గది ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు.



# గుంటూరు ప్రజలకు పెమ్మసాని దసరా కానుక

- శంకర్ విలాస్ వంతెన 4 లైన్లగా విస్తరణ
- ఆర్‌వోబీ నిర్మాణానికి రూ.98 కోట్లు మంజూరు
- పెమ్మసాని తొలి ప్రతిపాదనకు నితిన్ గట్కరి ఆమోదముద్ర
- ఎక్స్ వేదికగా ప్రకటించిన కేంద్ర మంత్రి

**గుంటూరు, మహానాడు:** దశాబ్దాల గుంటూరు కలలకు గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఊపిరిలూదారు. ప్రజలకు ఏం కావాలో ఎరిగిన నాయకులుగా తన ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారు. గుంటూరు ప్రజల ట్రాఫిక్ సమస్యలను తీర్చడంలో ప్రధాన పాత్ర పోషించే శంకర్ విలాస్ వంతెన నాలుగు లైన్ల విస్తరణ - ఆర్.ఓ.బి నిర్మాణమే ధ్యేయంగా ముందుకు వెళుతున్న పెమ్మసాని కృషికి కేంద్ర ప్రభుత్వం కూడా మద్దతు ప్రకటించింది. సి ఆర్ ఐ ఎఫ్ పథకం కింద ఆయా నిర్మాణాలకు రూ. 98 కోట్లను మంజూరు చేస్తున్నట్టుగా రోడ్ ట్రాన్స్ పోర్ట్, హైవేస్ కేంద్ర మంత్రి నితిన్ గట్కరి ఎక్స్ ఖాతా వేదికగా ఆయన తమ అంగీకారాన్ని సోమవారం రాత్రి ప్రకటించారు. దీంతో గుంటూరు పార్లమెంటు పరిధిలో ప్రజల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తున్నాయి.

కేంద్ర సహాయమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మరుక్షణం నుంచి గుంటూరు పార్లమెంట్ ప్రజలకు ఇచ్చిన హామీల పైనే పెమ్మసాని దృష్టి పెట్టారు. ఆ ప్రయత్నంలో భాగంగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జులై 30వ తేదీన కేంద్ర, ప్రభుత్వానికి శంకర్ విలాస్ వంతెన విస్తరణ - రైల్వే ఓవర్ బ్రిడ్జిల నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపారు.



రూ 108 కోట్ల ప్రతిపాదనలతో కేంద్ర ప్రభుత్వానికి పంపగా రివైజ్ చేసిన కేంద్ర ప్రభుత్వం.. రూ.98 కోట్లను సిఆర్ఐఎఫ్ పథకం కింద అమల్లో ఉన్న రామసేతు పథకం ద్వారా మంజూరు చేయబోతున్నట్టుగా పరోక్షంగా ప్రకటించింది. మరో 3-4 రోజుల్లో కేంద్ర ప్రభుత్వం తన అధికారికంగా ప్రకటనను విడుదల చేయబోతుందని సమాచారం.

### గుంటూరుకు వరస కడుతున్న ప్రాజెక్టులు

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల కొద్దీ పనిచేస్తున్న పెమ్మసాని నేతృత్వంలో గుంటూరు పార్లమెంటుకు ప్రాజెక్టులు, పరిశ్రమలు క్యూ కడుతున్నాయని చెప్పడంలో అతిశయోక్తి లేదు. అందులో భాగంగానే మొన్న రూ. 250 కోట్ల విలువైన టెక్నాలజీ సెంటర్ అమరావతికి మంజూరు, నిన్న ప్రత్తిపాడు నియోజకవర్గంలో 100 పడకల ఈ.ఎస్.ఐ ఆసుపత్రికి కేంద్ర ప్రభుత్వ ఆమోదం, నేడు శంకర్ విలాస్ నాలుగు లైన్ల విస్తరణ - ఆర్.ఓ.బి నిర్మాణానికి కేంద్రంతో ఆమోదముద్ర వేయించడంలో పెమ్మసాని సఫలీకృతులయ్యారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది మొదలు గుంటూరులోని సంబంధిత శాఖాధికారులతో పెమ్మసాని పలు సమీక్ష సమావేశాలు నిర్వహించడంతోపాటు కేంద్ర ప్రభుత్వం తోనూ అనేకసార్లు సమావేశాలు జరిపారు.

ఆదివారాలు, సెలవు దినాలు సైతం రివ్యూ సమావేశాలతో పెమ్మసాని పనిచేస్తూ, అధికారులతో పని చేయించిన సమయంలో కొందరు నొచ్చుకున్నప్పటికీ, ప్రజా సమస్యల పరిష్కారం, డి.పి.ఆర్ లను సిద్ధం చేయడమే లక్ష్యంగా పెమ్మసాని ముందుకు వెళ్లారు. పెమ్మసాని తీసుకున్న ఆ వేగవంతమైన నిర్ణయాల ఫలితంగా కేవలం 2-3 నెలల వ్యవధిలోనే కేంద్ర ప్రభుత్వం స్పందించి దశాబ్దాల కలగా మిగిలిన ఈ ప్రాజెక్టుకు మంజూరుకు నిదర్శనంగా నిలిచింది.

### గాలికి వదిలేసిన గత ప్రభుత్వం

జగన్ ప్రభుత్వంలో అనేక ప్రాజెక్టులు పరిశ్రమల కోసం కేంద్ర ప్రభుత్వం పలుమార్లు స్పందించిన సరే అప్పటి పాలకులు ఏపీ గుంటూరు అభివృద్ధికి మొగ్గుచూపులేదు. 2021 లో గుంటూరు పార్లమెంటు పరిధిలోని 38 నిర్మాణాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం తన ఆమోదం తెలియజేస్తూ ఒక నోటిఫికేషన్ విడుదల చేసింది. అందులో చివరి ప్రాధాన్యత క్రమంలో శంకర్ విలాస్ వంతెన నిర్మాణం కూడా ఉంది. అయితే జగన్ ప్రభుత్వం వహించిన నిర్లక్ష్యం కారణంగా ఆయా ప్రతిపాదనలు అన్ని వెనక్కి వెళ్ళిపోయాయి. ఎంపీగా కేంద్ర సహాయ మంత్రిగా పెమ్మసాని బాధ్యతలు స్వీకరించిన మరుక్షణం నుంచి గుంటూరు అభివృద్ధికి తీసుకున్న జాగ్రత్తల కారణంగా కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి గుంటూరు అభివృద్ధికి ఆమోదముద్ర వేసింది.

# విజ్ఞత, స్థితప్రజ్ఞత కలిగిన దార్శనికుడు అబ్దుల్ కలాం

- మంత్రి సత్యకుమార్

**విజయవాడ, మహానాడు:** విజ్ఞత, స్థితప్రజ్ఞత కలిగిన దార్శనికుడు అబ్దుల్ కలాం అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వై.సత్యకుమార్ పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ(బీజేపీ) రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తొలుత ఏపీజే అబ్దుల్ కలాం చిత్ర పటానికి పూలమాల వేసి, ఘన నివాళులు అర్పించారు. ఆయన జయంతి సందర్భంగా ఈరోజు ఆయన సేవలను గుర్తు చేసుకుంటున్నామని, సామాన్యమైన కుటుంబంలో పుట్టి, ఎటువంటి నేపథ్యం లేకున్నా దేశంలోనే ఉన్నత శిఖరాలను అధిరోహించారని తెలిపారు. కలాం చేసిన సేవలు ఈ దేశం, ఈ చరిత్రలో చిరస్థాయిగా ఉంటాయి. అణు పరీక్షలు ద్వారా భారత దేశం బలాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెప్పారు.. శాంతికాముక దేశం అయినా... భగ్నం కలిగిస్తే సమాధానం చాలా గట్టిగా ఉంటుందని చూపించారన్నారు.

ఈ దేశ రాష్ట్రపతిగా అత్యున్నత స్థానంలో పని చేశారని, దేశంలో ఆయనకు అందని అవార్డు లేదని, పద్మశ్రీ నుంచి భారతరత్న వరకు అన్ని గౌరవాలు పొందారని ఈ సందర్భంగా సత్యకుమార్ గుర్తు చేశారు. నిరాడంబర జీవితం ఆయన గడిపిన తీరు ఆదర్శనీయం. నాకు ఒక సందర్భంలో కలాంని కలిసే అవకాశం వచ్చింది. ఆ తరువాత ఎన్నోసార్లు కలిసినా.. ఎప్పుడూ నాకు ఆశ్చర్యమే.. ఆయన ఫైల్స్ ను ఆయనే స్వయంగా పట్టుకుని వచ్చే వారు. ఉన్నత స్థానాలకు చేరినా...సాధారణ పౌరుడిగానే భావించే వారు. అన్ని కోణాలను ఆయన స్పృశించారు. ఎదిగే కొద్దీ ఒదిగి ఉండాలనే దానికి కలాం అందరికీ ఆదర్శనీయం.. నేడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కలాం ఆశయాలను లక్ష్యం గా పని చేస్తున్నారని తెలిపారు.



కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీ మాట్లాడుతూ అబ్దుల్ కలాం ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని, శాస్త్రవేత్తగా దేశానికి ఎంతో సేవ చేశారు... కలాం ను రాష్ట్రపతి ని చేసిన ఘనత బీజేపీదేనని తెలిపారు. నిత్య విద్యార్థిగా ఉంటూ చివరివరకు ఎన్నో నేర్చుకుంటూనే ఉండేవారు.



ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, రాష్ట్ర అధికార ప్రతినిధి జయప్రకాష్, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు చిగురు పాటి కుమార స్వామి, సురేందర్ రెడ్డి, ఉప్పలపాటి శ్రీనివాస్ రాజు, జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీ రాం, వారధి సమన్వయ కర్త కిలారు దిలీప్, మైనారిటీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతిలోపు అభివృద్ధి పనులు పూర్తి

- కలెక్టర్ నాగలక్ష్మి

**గుంటూరు, మహానాడు:** పల్లె పండుగ - గ్రామ పంచాయితీ వారోత్సవాలలో భాగంగా జిల్లాలో 13.73 కోట్ల నిధులతో 160 అభివృద్ధి పనులు చేపడుతున్నట్టు కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ తెలిపారు. మంగళవారం చేబ్రోలు మండలం శేకూరు గ్రామంలో నిర్వహించిన పల్లె పండుగ - గ్రామ పంచాయితీ వారోత్సవాల్లో కలెక్టర్ పాల్గొన్నారు. తొలుత రోడ్డు పనులకు భూమి పూజ చేసి, అనంతరం జరిగిన సభలో మాట్లాడారు.

గ్రామ సభల్లో ఆమోదించిన పనులను ప్రజల భాగస్వామ్యంతో సంక్రాంతి పండుగ లోపు పూర్తి చేసుకోవడం లక్ష్యం అన్నారు.



- పొన్నూరు శాసనసభ్యుడు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ మాట్లాడుతూ అయిదేళ్లు నిలిచిపోయిన అభివృద్ధిని ముందుకు తీసుకువెళ్తున్నట్లు తెలిపారు. పంట నష్టం అందని వారికి త్వరలో మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామంలో 1750 ఎకరాల పంట నష్టం సంభవించిందని, ఒక హెక్టారుకు రూ.25 వేల ప్రకారం ప్రభుత్వం పంట పరిహారం అందించిందన్నారు.
- తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా, చేబ్రోలు మండల ప్రత్యేక అధికారి, డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీ కుమారి, పీడీ డ్వామా వి.శంకర్, చేబ్రోలు మండల తహశీల్దార్ శ్రీనివాస శర్మ, ఎంపీడీవో సుజాత, స్థానిక జనసేన పార్టీ నాయకులు మార్కండేయ బాబు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 16, అక్టోబర్ 2024 ||



# ఏపీజే అబ్దుల్ కలాంకు సీఎం చంద్రబాబు ఘన నివాళి

**అమరావతి, మహానాడు:** భారత 11వ రాష్ట్రపతి, క్షిపణి శాస్త్రవేత్త ఏపీజే అబ్దుల్ కలాం 93వ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నాను. సాధారణ కుటుంబంలో పుట్టి అసాధారణ ప్రజ్ఞా పాటవాలతో భారతదేశపు మిస్సైల్ మ్యాన్ గా పేరు పొందిన భారతరత్న అబ్దుల్ కలాం 'కలలు కనండి... వాటిని సహకారం చేసుకోండి' అని ఆయన చేసిన బోధనలు భావితరాలకు ఎప్పటికీ మార్గదర్శనం చేస్తాయని సీఎం చంద్రబాబు ఎక్స్ వేదికగా అన్నారు.

### మంత్రి లోకేష్ ఘన నివాళి

మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా నివాళులర్పిస్తున్నాను. దేశం కోసం, ప్రజల కోసం, విద్యార్థుల కోసం జీవితాంతం శ్రమించిన మహనీయుడు కలాం.. విద్య,



విజ్ఞాన, శాస్త్ర, సాంకేతిక రంగాలకు ఎనలేని సేవలందించిన కలాం చిరస్మరణీయులు అని మంత్రి లోకేష్ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.



## మాచవరం వద్ద కుంగిన రైల్వే ట్రాక్!

◆ రైళ్ల రాకపోకలకు ఇబ్బందులు

**మాచవరం, మహానాడు:** గుంటూరు జిల్లా పొన్నూరు మండలం మాచవరం వద్ద రైల్వే ట్రాక్ కుంగిపోయింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ట్రాక్ కుంగిపోయింది. దీంతో పలు మార్గాల్లో రైళ్ల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. తిరుపతి-సికింద్రాబాద్ రైలును అధికారులు వెనక్కి మళ్లించి అప్పికట్ల రైల్వే స్టేషన్ వద్ద నిలిపివేశారు. ఆ తర్వాత అప్పికట్ల స్టేషన్ నుంచి మూడో లైన్ ద్వారా వందేభారత్ సికింద్రాబాద్‌కు బయలుదేరింది. విజయవాడ-చెన్నై మార్గంలోనూ పలు రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

## యువతకు స్ఫూర్తి అబ్దుల్ కలాం జీవితం

◆ ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు, మహానాడు:** ఈ పోటీ ప్రపంచంలో యువత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాంను స్ఫూర్తిగా తీసుకుంటే, ఏ రంగంలోనయిన విజయం తథ్యమని పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి అన్నారు. ఇక్కడి పశ్చిమ నియోజకవర్గ




టీడీపీ కార్యాలయంలో మంగళవారం అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అబ్దుల్ కలాం అంటే ఒక స్ఫూర్తి శిఖరమని, పరిణతి సాధించిన అరుదైన వ్యక్తిత్వం ఆయన సొంతమన్నారు. దేశ అణు, శాస్త్రీయ రంగాలకు సరికొత్త మార్గనిర్దేశనం చేసిన దార్శనికుడని ఎమ్మెల్యే కొనియాడారు.

ఈ కార్యక్రమంలో సుఖవాసి శ్రీనివాస్, మొవ్వా వేణు బాబు, యాకోబు, కదిరి సంజయ్, గుర్రం ప్రసాద్, రమణమ్మ, చింతకాయల రామారావు, తదితరులు పాల్గొన్నారు.



సెంట్రల్ నియోజకవర్గ పరిధిలోని సింగినగర్ మాకినేని బసవ పున్నయ్య స్టేడియంలో వీరమాచనేని వజ్ర శేఖర్ రావు జ్ఞాపకార్థం భాను నగర్ ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ ను మంగళవారం సెంట్రల్ నియోజకవర్గ శాసన సభ్యుడు, తెలుగుదేశం పార్టీ(టీడీపీ) పొలిట్ బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వర రావు టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బొండా ఉమ మాట్లాడుతూ ఎన్డీయే ప్రభుత్వం నవ్యాంధ్రలో క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు.




## అభివృద్ధి పనులకు కూటమి సర్కారు శ్రీకారం

◆ ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

**సత్తెనపల్లి, మహానాడు:** ఐదేళ్ల పాటు వైసీపీ విధ్వంస పాలన కొనసాగిన తర్వాత, కూటమి సర్కారు పాలనలో గ్రామాలు అభివృద్ధి బాట పడుతున్నాయని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పల్లె పండుగ - ప్రగతికి అండగా వారోత్సవాల్లో భాగంగా మంగళవారం రాజుపాలెం మండలం, రెడ్డిగూడెం గ్రామంలో రూ.10 లక్షలు రూపాయలతో నిర్మించనున్న సీసీ రోడ్లకు, గోకులం షెడ్ల పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ప్రారంభించారు. రైతులకు సబ్సిడీ ద్వారా వచ్చిన తైవాన్ స్ప్రేయర్లు, యానిమల్ హస్బెండ్రి డిపార్ట్మెంట్ వారిచే టోటల్ మిక్స్ రేషన్, పశు బీమా బాండ్స్ లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. గ్రామస్తులు ఐక్యంగా ఉండి, అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సుధారెడ్డికి చెవిరెడ్డి సమాధానం చెప్పాలి!

◆ టీడీపీ అధికార ప్రతినిధి సుధాకర్ రెడ్డి డిమాండ్



**చంద్రగిరి, మహానాడు:** చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దమ్ముంటే ఎమ్మెల్యే పులివర్తి నాని భార్య సుధా రెడ్డికి సమాధానం చెప్పాలని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి సవాలు చేశారు. నాని కుటుంబంపై అసత్య ప్రచారాలు చేయడం మాని ఆధారాలు ఉంటే చూపాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జనచైతన్య సంస్థలో ఏడు వేల రూపాయల జీతానికి పనిచేసిన చెవిరెడ్డి వేల కోట్లుకు అధిపతి ఎలా అయ్యారో వివరణ ఇవ్వాలని కోరారు. చంద్రగిరి అభివృద్ధి గాలికి వదిలి ల్యాండు, శ్యాండు, కమిషన్ల కోసం తపించిన చెవిరెడ్డికి చంద్రగిరి పేరు ఉచ్చరించడానికి కూడా అర్హత లేదన్న ఆమె విమర్శకు ఆయన వద్ద జవాబు లేదన్నారు.

చెవిరెడ్డి నిర్లక్ష్యం వల్ల చంద్రగిరి 25 ఏళ్ళ వెనక్కు పోయిందని అన్నారు. సీఎం చంద్రబాబు ఆశీస్సులతో చంద్రగిరి పూర్వ వైభవం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇది చూసి ఓర్వలేకనే చెవిరెడ్డి నాని కుటుంబ సభ్యులపై అసత్య ప్రచారాలు చేయిస్తున్నారని చెప్పారు. అవినీతి సొమ్ముతో కుక్కర్లు, గడియారాలు పంచితే చంద్రగిరి ప్రజలు ఓట్లు వేయరని చెవిరెడ్డి గుర్తించాలన్నారు.

జగన్ పాలనలో పలు కీలక పదవులు అనుభవించిన చెవిరెడ్డి చంద్రగిరి అభివృద్ధిని గాలికి ఒదిలి అవినీతి సొమ్ముతో అందలం ఎక్కారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లో అభివృద్ధి పరుగులు తీస్తున్నదని చెప్పారు. చంద్రగిరిలో కూడ అనేక అభివృద్ధి పనులు చేపట్టామని చెప్పారు. సుధా రెడ్డి అన్నా అంటూ మర్యాదగా చేసిన ఆరోపణలకు అంతే హుందాగా చెవిరెడ్డి జవాబు చెప్పాలని సూచించారు. దొంగ భక్తి ప్రదర్శించకుండా నిజాయితీ చాటుకోవాని కోరారు. దమ్ము, ధైర్యం ఉంటే భాస్కర్ రెడ్డి, మోహిత్ రెడ్డి చంద్రగిరిలో జరిగిన అభివృద్ధి, అవినీతిపై సుధా రెడ్డితో బహిరంగ చర్చకు సిద్ధం కావాలని సుధా కర్ రెడ్డి సవాలు విసిరారు.

## తుపానుకు ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలి

◆ కలెక్టర్, అధికారులతో మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

**ఒంగోలు, మహానాడు:** భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగాకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం ఒంగోలులోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో వర్షాలపై కలెక్టర్, అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముంపు ప్రభావిత గ్రామాల ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలి... విద్యుత్ వైర్లు తెగిపడిన చోట వెంటనే విద్యుత్ పునరుద్ధరించాలి. పునరావాస కేంద్రాల్లో నాణ్యమైన ఆహారం, క్లోరినేషన్ చేసిన మంచి నీరు అందించాలి. వర్షాలు తగ్గేవరకు అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ క్షేత్రస్థాయి పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రజలకు ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకోవాలి. ఇప్పటివరకు కురిసిన వర్షాలు జిల్లాలోని వర్షాభావ ప్రాంతాలలో సాగుకు ఉపయోగకరంగా ఉన్నాయి. అయితే ఇప్పటికే సాగు చేసిన పంటలు దెబ్బతిన్నకుండా తీసుకోవాల్సిన చర్యలపై రైతులకు అవగాహన కల్పించాలి.

పంటలు దెబ్బతింటే ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం రైతులను ఆదుకుంటాం. చేపల వేటకు వెళ్లవద్దని ప్రభుత్వం హెచ్చరించడంతో మత్స్యకారులతోపాటు భృతి



కోల్పోయిన వారికి సాయంపైనా ముఖ్యమంత్రితో చర్చిస్తామని తెలిపారు. వర్షాలపై ఆర్.టి.జి.ఎస్. నుంచి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న హెచ్చరికలను దృష్టిలో ఉంచుకుని చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ముఖ్యంగా కాజ్వేలపై నీళ్లు ప్రవహిస్తున్నప్పుడు వాటిపై రాకపోకలు సాగించకుండా చూడాలని చెప్పారు. మహిళా పోలీసులు, వి.ఆర్.ఏ.లు, స్థానిక సిబ్బందితో గస్తీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

జనావాసాల మధ్య నీళ్లు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వర్షాల వలన ప్రజలు ఇబ్బంది పడకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి స్పష్టం చేశారు. మంచినీటి సరఫరాకు ఇబ్బంది లేకుండా చూడడంతోపాటు నీరు కలుషితం కాకుండా నాణ్యతా పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. అంటువ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య పనులు చురుకుగా చేపట్టాలని మంత్రి శ్రీ బాల వీరాంజనేయస్వామి అధికారులకు సూచించారు.

## ఏపీలో కూటమి ప్రభుత్వం...పేదల ప్రభుత్వం!

◆ ఒంటరి మహిళ వెంకాయమ్మకు ఇల్లు మంజూరు


◆ వెంకాయమ్మ కుమారుడు వంశీకి ఔట్ సోర్సింగ్ ఉద్యోగం

◆ నియామక పత్రాలు అందించిన వర్ల రామయ్య, టీడీపీ నాయకులు

**అమరావతి, మహానాడు:** రాష్ట్రంలో కొలువుదీరిన కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య అన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కేంద్ర కార్యాలయంలో మంగళవారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడారు.

గుంటూరు జిల్లా, తాడికొండ మండలం, కంతేరు గ్రామానికి చెందిన కర్లపూడి వెంకాయమ్మ ముఖ్యమంత్రి చంద్రబాబుకు 45 రోజుల క్రితం తన సమస్యలను వివరిస్తూ వినతిపత్రం ఇచ్చింది. ఒంటరి మహిళగా అనేక ఇబ్బందులు పడుతున్నాను, నా కుమారుడికి సరైన జీవనోపాధి లేదు, నాకు కిడ్నీల సమస్య ఉంది, ప్రతి 3 నెలలకు డయాలసిస్ చేయించుకోవాల్సిన పరిస్థితి, మాకు సరైన ఇల్లు కూడా లేదు, చాలా ఇబ్బందులు పడుతున్నాం అని ముఖ్యమంత్రికి వివరించిందన్నారు.

వెంకాయమ్మ సమస్యలు విన్న ముఖ్యమంత్రికి కళ్లు చెమర్చాయి. వెంటనే సంబంధిత అధికారులకు ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వెంకాయమ్మ కుటుంబానికి తగిన న్యాయం చేయాలని ఆర్డర్లు వెళ్లాయి. వెంకాయమ్మకు రూ.1.80లక్షలతో ప్రభుత్వ ఇల్లు మంజూరైందని గుంటూరు కలెక్టర్ ఉత్తర్వులు ఇచ్చారు. అదేవిధంగా వెంకాయమ్మ కుమారుడు వంశీకి గుంటూరు



మున్సిపల్ కార్పొరేషన్ లో ఆఫీస్ సబార్డినేట్ గా ఉద్యోగం ఇస్తూ అధికారులు ఉత్తర్వులు ఇచ్చారు. ఎన్డీఏ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని చెప్పడానికి వెంకాయమ్మ కుటుంబానికి చేసిన సాయం ఓ నిదర్శనం. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం. ప్రజల ఆకాంక్షల మేరకు ప్రజాస్వామ్యబద్ధంగా నడిచే ప్రభుత్వం. అరాచకం, అడ్డగోలు తనం, అవినీతికి ఈ పాలనలో చోటు లేదని రామయ్య అన్నారు.

పేదలను, ఆపన్నులను ఆదుకునే ప్రభుత్వం ఎన్డీఏ ప్రభుత్వం. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరీల లక్ష్యం ఒక్కటే..పేదలకు అండగా నిలవడం. వైసీపీ పాలన ప్రజా కంటక పాలనగా సాగింది.. అందుకే ప్రజలచే ఛీత్కారానికి గురైందని వర్ల రామయ్య అన్నారు. వెంకాయమ్మకు, వంశీకి ప్రభుత్వం నుండి వచ్చిన ఉత్తర్వులను టీడీపీ నాయకులతో కలిసి అందించారు. కూటమి ప్రభుత్వం పేదవారికి ఎల్లవేళలా అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్, నాయకులు ఎస్పీ సాహెబ్, విద్యాసాగర్ పాల్గొన్నారు.

**ఏపీ డిజిపి శ్రీ ద్వారకా తిరుమలరావు ను కలిసిన శ్రీ శృంగేరి శారదా పీఠం ప్రతినిధులు, శ్రీ విదుశేఖర భారతి మహా స్వామి వారి రానున్న నవంబరు-2024 విజయయాత్ర గురించి వివరించారు, స్వామి వారి యాత్రలో పాల్గొని ఆశీస్సులు పొందవలసిందిగా ఆహ్వానించారు.**





## పొందుగలలో పంగిడి చెరువు ఎమ్మెల్యే పరిశీలన

**మైలవరం, మహానాడు:** మండలం పొందుగల గ్రామంలో పంగిడి చెరువును మైలవరం శాసన సభ్యుడు వసంత వెంకట కృష్ణప్రసాదు మంగళవారం పరిశీలించారు. 'పల్లెపండుగ' కార్యక్రమంలో భాగంగా ఆయన మంగళవారం పొందుగల గ్రామానికి విచ్చేశారు. గత నెలలో అకస్మాత్తుగా కురిసిన మహాకుంభవృష్టికి పంగిడి చెరువు కరకట్ట తెగిపోయిన విషయం తెలిసిందే. అప్పట్లో వసంత కృష్ణప్రసాదు ఆదేశాల మేరకు యుద్ధ ప్రాతిపదికన స్థానిక నాయకులు పంగిడి చెరువు కట్టకు పడిన గండిని పూడ్చివేశారు. సాధ్యమైనంత వరకు నష్టాన్ని నివారించారు.

స్థానిక నాయకుల విజ్ఞప్తి మేరకు పంగిడిచెరువును, దానికి పడిన గండిని పూడ్చిన వైనాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. చెరువును అభివృద్ధి చేసేందుకు తగు చర్యలు చేపడతామన్నారు. వరద బీభత్స సమయంలో స్థానిక నాయకులు సమయస్ఫూర్తితో వ్యవహరించి, వరదల వల్ల కలిగే నష్టాన్ని తగ్గించారని పేర్కొన్నారు. వరదల సమయంలో ప్రజలకు సేవలందించిన నాయకులను ప్రత్యేకంగా అభినందించారు. మైలవరం నియోజవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల రామ్మోహనరావు (గాంధీ), ఎన్డీఏ మహాకూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల పనులకు ఎమ్మెల్యే ముత్తుముల శంకుస్థాపన

**రాచర్ల, మహానాడు:** పల్లె పండుగ - ప్రగతికి అండగా కార్యక్రమంలో భాగంగా రెండోరోజు రాచర్ల గ్రామ పంచాయతీలో నిర్వహించిన వారోత్సవాల్లో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాచర్ల గ్రామ పంచాయతీలోని ఫారం గ్రామంలో రూ. 10 లక్షలు, పలుగుంటి పల్లె గ్రామంలో రూ. 10 లక్షలు, రాచర్ల గ్రామంలో రూ. 20 లక్షల రూపాయలు మొత్తం రూ.




40 లక్షల రూపాయలతో నిర్మించనున్న అంతర్గత సిమెంట్ రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన శిలాఫలకానికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆవిష్కరించారు. ఎంపీడీఓ వెంకట రామిరెడ్డి, ఎమ్మార్వో వెంకటేశ్వర్లు, పంచాయతీ రాజ్ డీఈ సుబ్బారెడ్డి, ఎన్ఆర్ఈజీఎస్ పీడీ జోసఫ్ కుమార్, హౌసింగ్ ఏఈ విజయకుమారి, మండల పార్టీ అధ్యక్షుడు కటికే యోగానంద్, జిల్లా నాయకులు గోపిరెడ్డి జీవనేశ్వర రెడ్డి, దప్పిలి కాశిరెడ్డి, షేక్ తాహీర్ బాషా, పంకా మాధవ్, వీరాచారి, యల్లా కృష్ణ, సొంటం కల్యాణ్ రెడ్డి, వేల్పుల రంగరాజు, మనోహర్, నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చంద్రబాబు పాలనలో పల్లెలకు అభివృద్ధి కళ!

◆ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**పుట్టపర్తి, మహానాడు:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే పల్లెలకు పండుగ కళ వచ్చిందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పండుగ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం పెడబల్లి వెంకట గారిపల్లి, జగరాజు పల్లి పంచాయతీల్లో రూ. కోటి 10 లక్షలతో మంజూరైన పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,



కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలలో మౌలిక వసతులు కల్పన కోసం ప్రభుత్వం ముందడుగు వేస్తోందని తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు రూ.20 కోట్లు మంజూరు అయినట్టు తెలిపారు.


పెడబల్లి, సుబ్బరాయన పల్లి, వెంకటగారిపల్లి, జగరాజుపల్లి లో అనారోగ్యంతో బాధపడుతున్న పలు కుటుంబాలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించి బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ విజయకుమార్, టీడీపీ నాయకులు శ్రీరామ్ నాయక్, బోమ్మయ్య, శ్రీరామ్ రెడ్డి, పుల్లప్ప, నాగరాజు, మహేష్, మురళి, కృష్ణారెడ్డి, టీడీపీ జన సేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

7
జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 16, అక్టోబర్ 2024 ||

# ‘ది గ్రేట్ ఫెన్సింగ్ ఆఫ్ తాడేపల్లి ప్యాలెస్’ కోసం జగన్ పారబోసిన ప్రజాధనం రూ. 12 కోట్ల 85 లక్షలు!

◆ టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభి రామ్

మంగళగిరి, మహానాడు:



జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో విలాసాల కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశారని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ఆరోపించారు. ఈ మేరకు మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఏమన్నారంటే... జగన్ విలాసాలకు చేసిన ఖర్చుకు సంబంధించిన నిదర్శనాలు ప్రత్యక్షంగా ప్రతిరోజు కనిపిస్తున్నాయి. అది తాడేపల్లి ప్యాలెస్ గాని, రుషికొండ ప్యాలెస్ లోని బాత్ టబ్ లుగాని, కమోడ్లు గాని ఇలా... ఒకటేంటి మసాజ్ టేబుల్ల వరకు నిధులు ఖర్చు చేశారు. పేదలకు దక్కాల్సిన సొమ్మును ఇష్టానుసారంగా తినేసి.. సొంత ఖజానాకు చేర్చుకుని.. మిగిలింది తన విలాసాల కోసం ఖర్చు చేశారు.

తాడేపల్లి ప్యాలెస్ చుట్టూ భారీ ఎత్తున ఇనుప కంచెను పెట్టుకున్నారు. ఈ విధంగా ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి అయినా, దేశ ప్రధాని అయినా, దేశ అధ్యక్షుడైనా.. ప్రపంచంలో ఇలా ఎవరైనా నిర్మించుకున్నారా? తాడేపల్లి ప్యాలెస్ చుట్టూ ఏర్పాటు చేసిన ఇనుప కంచె దాదాపు 25–30 అడుగులు ఉంటుంది. జగన్ ఇంటి సమీపంలోని ఎంతో మంది పేదవాళ్లు తమ కష్టంతో రూపాయి రూపాయి కూడబెట్టుకుని ఇళ్లు నిర్మించుకున్నారు. జగన్ ఈ పేద వాళ్ల మొహం చూడకూడదని ఆ పేద వాళ్ల ఇళ్లను కూల్చేసి రహదారి, చుట్టూ గ్రీనరీ, డిజైనర్ లైట్లు ఏర్పాటు చేశారు. ఆ రోడ్డులోకి ఏ సామాన్యమైన వ్యక్తిని కూడా అనుమతించలేదు. కాని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆ రోడ్డులో ప్రయాణించడానికి అనుమతులిచ్చారు.

ది గ్రేట్ వాల్ ఆఫ్ చైనా లాగా.. ది గ్రేట్ ఫెన్సింగ్ ఆఫ్ తాడేపల్లి ప్యాలెస్ ని చూసి ప్రజలు ఆశ్చర్యపోతున్నారు. ప్రపంచంలో ఎవరూ కూడా ఇంటి చుట్టూ ఇలాంటి ఇనుప కంచెను ఏర్పాటు చేసి ఉండరు. ఇంటి చుట్టూ ఇనుప కంచె ఏర్పాటు చేయడానికి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారు. జీవీడీ విడుదల చేసిన అధికార సమాచారం మేరకు ఇనుప కంచె ఏర్పాటుకు 12 కోట్ల 85 లక్షల రూపాయలు ఖర్చు చేశారు. భద్రత పేరుతో అమరారెడ్డి కాలనీలోని ఇళ్లను రాత్రికి రాత్రే ధ్వంసం చేశారు. దీంతో 318 పేదల కుటుంబాలు రోడ్డున పడ్డాయి. ఇళ్లు కూల్చే రోజు మహిళలు అని కూడా చూడకుండా ఈడ్చిపడేశారు. జగన్ ఆ పేదల ఇళ్లను చూడటానికి ఇష్టం లేక కూల్చేశారు.

ఇనుప కంచె ఏర్పాటు చేసుకుని లోపల పిల్లిలా ఉండటం సింహమా..? ఇది సింహం లక్షణమా..? ఇది చూస్తే పిల్లి కూడా సిగ్గు పడుతుంది. జగన్ భయం ఖర్చు 12 కోట్ల 85 లక్షల రూపాయలా? గతంలో హిట్లర్ కూడా ఇలానే ఉండేవాడు. రాష్ట్రపతి భవన్ చుట్టూ కూడా ఇలాంటి కంచె లేదు. దేశ అధ్యక్షుడు కంటే జగన్ కు ఏమైనా సెక్యూరిటీ థ్రెట్స్ ఉన్నాయా ? భారతదేశ రాష్ట్రపతి కంటే జగన్ ఏమైనా వీవీఐపీనా.. ఇలాంటి ఇనుప కంచె దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఇంటి చుట్టూ కూడా లేదు. ఢిల్లీలో గదాఫీ ప్యాలెస్ చుట్టూ, సద్దామ్ హుస్సేన్ ప్యాలెస్ చుట్టూ కూడా పెద్ద పెద్ద గోడలు ఉండేవి. ఎవరైతే ప్రజలను అణిచివేసి నియంతలా వ్యవహరిస్తారో వాళ్లకి మాత్రమే ఇనుప కంచెలు ఏర్పాటు చేసుకుంటారు.

చంద్రబాబు నాయుడు ఇంట్లో లోకేష్ నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కు ప్రతిరోజు కొన్ని వందల మంది వస్తున్నారు. ఇది ప్రజా పరిపాలన అంటే. ఈ ఇనుప కంచెకే కాకుండా రంగులకు 3 వేల కోట్లు, సర్వే రాళ్లపైనా జగన్ బొమ్మలకు 700 కోట్లు, రుషికొండపై విలాసవంతమైన భవనం నిర్మించుకోవడానికి 600 కోట్లు, సాక్షి దినపత్రికకు అడ్వర్టైజ్మెంట్స్ పేరుతో 500 కోట్లు, పట్టాదారు పాస్ పుస్తకాలపైన జగన్ బొమ్మలకు 13 కోట్లు, తాడేపల్లి ప్యాలెస్ లో వివిధ రకమైన ఖర్చులకు 15 కోట్లు, ఎగ్ పఫ్ లకు 3 కోట్ల 60 లక్షలు.. ఈ విధంగా దాదాపుగా 5000 కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారు. లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టేశారు. ఈ 5000 కోట్లు సక్రమంగా ఖర్చు చేస్తే.. 3 లక్షల మంది వృద్ధులకు 5 సంవత్సరాల పాటు 2500 చొప్పున పింఛను ఇవ్వొచ్చు. ఈ పింఛనుతో కావాల్సిన మందులు, నిత్యావసరా లకు ఉపయోగించుకునేవారు.

జగన్ 3 లక్షల మందికి ద్రోహం చేశారు. అంతేకాకుండా 6 లక్షల మంది పిల్లలకు అమ్మ ఒడి కింద విద్యనభ్యసించే అవకాశం ఉండేది. 8 లక్షల మంది రైతులకు రైతు భరోసా నగదు వచ్చే అవకాశం ఉండేది. అంతేకాకుండా లక్షన్నర ఇళ్లు పేదలకు నిర్మించి ఇచ్చే అవకాశం ఉండేది. పేదవాడికి ఇళ్లు పేరుతో కొన్ని వేల కోట్ల రూపాయలు కుంభకోణం చేశారు. జగన్ రెడ్డి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం వలన ఎంతో మందికి నష్టం జరిగింది.

కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ ఫర్నిచర్ ను తిరిగి ఇవ్వమంటే చెక్కు రాసి ఇస్తా అంటున్నారు.. ఫర్నిచర్ తిరిగి ఇవ్వడానికి చెక్కు రాయడం కాదు.. ఈ 5000 కోట్లకు చెక్కు రాయి.. స్పీకర్ హోదాలో అప్పటి ప్రభుత్వం కోడెల శివప్రసాద్ కు ఫర్నిచర్ కేటాయిస్తే దానిపై కూడా బ్లూ మీడియాలో లేనిపోని రాతలు రాసి.. ఆయన్ను దొంగగా చిత్రీకరించి.. మనోవేదనకు గురిచేసి చేశారు. అకారణంగా తమ అభిమాన నాయకుడు కోడెల శివప్రసాద్ పై నిందలు వేసి ఆయన మరణానికి కారకుడయ్యావు. మరి ఇప్పుడు నువ్వు ప్రజాధనం దుర్వినియోగం చేసి ఖర్చు చేసిన 5,000 కోట్ల రూపాయలకు ఏమి సమాధానం చెబుతావు ? జగన్ ఎలాగో పేదవాడి గురించి ఆలోచించలేదు. 5000 కోట్ల రూపాయలు చెల్లిస్తే ఆ పేదవాడికి మేం న్యాయం చేస్తాం. ప్రజలు నిన్ను క్షమించరు.





# ఓ మహోన్నత శక్తి...మాగుంట శ్రీనివాసులు రెడ్డి

◆ టీడీపీ ‘దర్శి’ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మహానాడు: ప్రకాశం జిల్లా రాజకీయాల్లో ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఒక మహోన్నత వ్యక్తి... విలువలు, మంచి వ్యక్తిత్వం ప్రజా సంబంధాలతో ఓటమి ఎరుగని నేత అని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. స్థానిక ఎంపీడీవో ఆఫీస్ ప్రాంగణంలోని వికలాంగుల స్కూల్‌లో జరిగిన మాగుంట శ్రీనివాసులు రెడ్డి జన్మదిన వేడుకల్లో ఆమె పాల్గొని, మాట్లాడారు.

ప్రకాశం జిల్లా రాజకీయాల్లో మాగుంట కుటుంబం ప్రజాసేవే పరమావధిగా, జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టింది. కులాలకు, మతాలకు, వర్గాలకు అతీతంగా ప్రజాభిమానం సంపాదించి, అందరి వాడిగా ఎంపీ అందరి హృదయాలయాలలో పదిలంగా ఉంటారు. దర్శి అభివృద్ధిలో కూడా ఎంపీ శ్రీనివాసరెడ్డి సహకారం ఎంతో ఉందని చెప్పాలి.

ఇప్పుడు జరుగుతున్న పల్లె పండుగకు ఎంపీ కృషి కూడా ఉందన్నారు. ఎంపీ శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు వేడుకలు నేడు జరుపుకోవడం నాకెంతో సంతోషంగా ఉందన్నారు. మా తాత గొట్టిపాటి హనుమంతరావుతో సమకాలీకులుగా ఉన్న శ్రీనివాసుల రెడ్డి నాకెంతో అండగా నిలుస్తూ ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పాటునిస్తున్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యుడు నారపుశెట్టి పాపారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, వికలాంగుల స్కూల్ ఉపాధ్యాయులు, మున్సిపల్ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.



# పల్లెల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

◆ మంత్రి మండిపల్లి

సంబేపల్లి, మహానాడు: నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో సిమెంటు రోడ్లు, డ్రైనేజీ కాలవలు ఏర్పాటు చేసి గ్రామాలను అభివృద్ధికి కృషి చేస్తానని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సంబేపల్లి మండలం, దేవపట్ల గ్రామంలో మంగళవారం సిమెంటు రోడ్డు నిర్మాణానికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పల్లెల్లో అభివృద్ధిని కాంక్షిస్తూ ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు ఏడు రోజులపాటు పల్లెపండుగ వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. పల్లెపండుగ వారోత్సవాల్లో భాగంగా గ్రామాల్లో మంచినీరు, విద్యుత్, రహదారులు, డ్రైనేజ్ వంటి మౌలిక సదుపాయాల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున పల్లెపండుగ వారోత్సవాలను నిర్వహిస్తోందన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొబ్బరికాయ కొట్టి సిమెంటు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మద్యం షాపులకు దేవుళ్ళ పేర్లు పెట్టొద్దు

- బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్ శర్మ

గుంటూరు, మహానాదు: మద్యం షాపులకు వివిధ మతాలకు చెందిన దేవుళ్ళ పేర్ల తో బోర్డులు పెట్టనీయకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు, ఎక్సైజ్ శాఖ మంత్రికి, కూటమి ప్రభుత్వానికి బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్ శర్మ విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర విభజన నేపథ్యంలో ఏర్పడిన గతంలో 2014 -2019 వరకు ఉన్న చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో మద్యం షాపులకు దేవుళ్ళ పేర్లు పెట్టకూడదని జీవో ఇచ్చారని గుర్తు చేశారు.



అదే జీవోను ఈ ప్రభుత్వంలో కూడా కొనసాగించేలా ఉత్తర్వులు ఇవ్వాలని, తద్వారా వివిధ మతాల భక్తుల మనోభావాలను, ఆధ్యాత్మికత గౌరవాన్ని చాటిచెప్పేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని శ్రీధర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన గుంటూరు నగరంలోని బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు.

రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా విడుదల చేసిన మద్యం పాలసీ టెండర్లు, లాటరీల ప్రకారం ఈ నెల 16వ తేదీ నుంచి నూతన మద్యం షాపులు ప్రారంభమయ్యే సందర్భంలో ప్రభుత్వం పేర్ల విషయం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# జోగి రమేష్ అండతో భూముల కబ్జా!

◆ విడదల రజనీ బంధువని చెప్పుకుంటూ స్కూల్ బిల్లులు తినేశారు
◆ నాడు-నేడు పనులు చేయకుండా డబ్బులు బొక్కేశారు.
◆ ఇళ్ల నిర్మాణాల బిల్లులు మంజూరు చేయకుండా వేధించారు
◆ గత పాలకుల దుర్మార్గాలకు బలైపోయామంటూ గ్రీవెన్స్‌లో బాధితుల మొర

మంగళగిరి, మహానాడు:

సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో పుట్టిన పార్టీ మాది. ప్రజా సమస్య పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నాం. అన్న ఎన్టీఆర్ ఆశయ సాధనకు కృషి చేస్తూ.. ప్రజల కోసం నిరంతరం పరితపిస్తున్న నాయకుడు చంద్రబాబు. ప్రజల సంతోషమే చంద్రబాబు




లక్ష్యం. పేదలు, సామాన్య ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకూడదని.. వారి సమస్యలను వెంటనే పరిష్కరించేందుకే ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం.. గత ప్రభుత్వం ప్రజా సమస్యలను పూర్తిగా గాలికొదిలేసింది. నేడు ఇది మంచి ప్రభుత్వమని ప్రజలే మెచ్చుకుంటున్నారు. ప్రజల సమస్యలన్నీ పరిష్కరించి వారి ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ.. ఇది ప్రజా ప్రభుత్వమని మరింత పేరు తెచ్చుకునేలా పనిచేస్తామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, గొట్టుముక్కల రఘురామకృష్ణరాజు, దేవినేని చందుతో కలిసి ఆయన ప్రజల నుండి వినతులు స్వీకరించారు.

మాజీ మంత్రి జోగి రమేష్ అండతో కటకం ప్రసాద్, తమ్మన వెంటకట సుబ్బారావు, కొల్లూరి సత్యనారాయణ, వన్నెం రామారావు, వానీఫ్ ఖాన్, మామిడి రామ సత్యప్రసాద్, రామానంద నరసింహారావు, రామకృష్ణ, ఉదయ వెంకట నాగ శివసాయిలు తమను కటం ప్రసాద్ ఇంట్లో నిర్బంధించి ఇష్టానుసారంగా కొట్టి, చంపుతామని బెదిరించి, తమచేత సంతకాలు చేయించుకుని తమ ఆస్తిని కబ్జా చేశారని.. దీనిపై నాడు పెదన పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని. దీనిపై తమకు న్యాయం చేయాలని పెదనకు చెందిన మామిడి సత్యనారాయణ అనే వ్యక్తి గ్రీవెన్స్ వేడుకున్నాడు.

మాజీ మంత్రి విడదల రజినీ బంధువునని చెప్పుకుంటూ.. పాఠశాల మాజీ ప్రధానోపాధ్యాయురాలు నవబోతు అరుణకుమారి, మాజీ ఇంగ్లీష్ టీచర్ వడ్లాన వీరయ్యలు నాడు-నేడు పనుల పేరుతో పాఠశాలలో సక్రమంగా పనులు చేయకుండా కోటి 10 లక్షల వరకు డబ్బులు డ్రా చేసి.. దాన్ని కప్పెట్టేందుకు పిల్లల నుండి డబ్బులు వసూలు చేశారని. దీనిపై విచారణ కమిటీ వేయగా.. నాడు నేడు నిధులు పక్కదారి పట్టినట్టు కూడా స్పష్టమైందని తెలిందని, వీరిపై చర్యలు తీసుకోవాలని పల్నాడు జిల్లా చిలకలూరిపేట శ్రీ శారద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయిని, ఉపాధ్యా సిబ్బంది గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు.

అన్నమయ్య జిల్లా బి.కొత్తకోట మండలం బడికాయలపల్లె గ్రామానికి చెందిన పసుపులేటి అశోక్ కుమార్ విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యాజమాన్య కమిటీ ఎన్నికల్లో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికకు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు వైసీపీ పార్టీ అనుచరులతో కుమ్మక్కై కొంత మంది కమిటీ సభ్యులను బలవంతంగా తరగతి గదిలో రాత్రి ఎనిమిది గంటల వరకు బంధించి బెదిరించి ఎన్నికను ఎకగ్రీవం చేశారని.. దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

గత ప్రభుత్వంలో ఇళ్లు మంజూరు అయినా.. తాము టీడీపీ సానుకూల పరులమని తమకు బిల్లులు మంజూరు చేయకుండా అడ్డుకున్నారని.. దయచేసి ఇళ్ల బిల్లులు ఇప్పించి ఆదుకోవాలని కర్నూలు జిల్లా ఆదోని మండలం దొడ్డనకేరి గ్రామ పంచాయతీ ప్రెసిడెంట్ తో పాటు పలువురు బాధితులు గ్రీవెన్స్ లో అర్జీలు ఇచ్చి వేడుకున్నారు.



గత ప్రభుత్వం చేపట్టిన రీ సర్వే వలన తన పొలం మరొకరి పేరుమీద ఆన్ లైన్ అయ్యిందని.. దాన్ని సరిచేయాలని ఎమ్మార్వో ఆఫీసు



చుట్టూ తిరిగినా పట్టించుకోవడంలేదని పొలం తమదే అని అన్ని ఆధారాలు ఉన్నా సమస్యను పరిష్కరించడంలేదని.. తమ సమస్యను పరిష్కరించి న్యాయం నెల్లూరు జిల్లా దుత్తలూరు మండలం వడ్డెపాలెంకు చెందిన గురవయ్య విజ్ఞప్తి చేశారు.

కోర్టు ద్వారా తాము ఆస్తిని పొందినా.. తమ ఇంటిని కబ్జా చేయాలని యత్నిస్తూ.. తాము ఇంట్లో లేని సమయంలో ఇంటికి తాళం వేస్తూ ఇబ్బంది పెడుతున్నారని.. దొంగ కరెంట్ బిల్లు సృష్టించి ఇంటిని కొట్టేయాలని చూస్తున్న కుట్రదారులపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని తిరుపతికి చెందిన ఎస్. నగీనా గ్రీవెన్స్ లో నేతలను కలిసి విన్నవించారు.

వాలంటీర్ల నిర్లక్ష్య ధోరణి వలన తమకు వరద సాయం అందలేదని.. సాయానికి తమ పేర్లు నమోదు చేయలేదని.. విజయవాడ నుండి పెద్ద ఎత్తున వచ్చిన వరద బాధితులు నేతల ముందు వాపోయారు. పేర్లు ఎందుకు రాయలేదని అడుగుతుంటే పొంతన లేకుండా మాట్లాడుతున్నారని తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. ఈ విధంగా నేతలు స్పందిస్తూ.. ఎవరు నష్టపోకుండా బాధితులందరికీ న్యాయం జరిగేలా మూడోసారి వెరిఫికేషన్ కు వస్తున్నారని.. పేర్లు నమోదు చేసుకుని పరిహారం పొందాలని బాధితులకు సూచించారు.

నెల్లూరు జిల్లా, వింజమూరు మండలంచాకల కొండ గ్రామానికి చెందిన తిరివీధి అనిత తన ఆవేదనను వ్యక్తం చేస్తూ.. గత ప్రభుత్వంలో అన్యాయంగా తను ఉద్యోగం నుండి తొలగించారని.. తనకు ఇద్దరు పిల్లలు ఉన్నారని.. వారి పోషణకు ఎటువంటి ఉపాధి లేదని తనకు ఏదైనా ఉపాధి కల్పించాలని ఆమె వేడుకున్నారు.

తాము దివ్యాంగులమని.. తాము కష్టాల్లో ఉన్నామని.. ఇంటి కోసం బ్యాంకులో తెచ్చిన రుణం కట్టుకోలేక ఇబ్బందులు పడుదున్నామని.. తమకు ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని విజయవాడకు చెందిన భార్యాభర్తలు పంతాడి జనార్ధనరావు, లక్ష్మీదుర్గలు నేతల ముందు ఆవేదన వ్యక్తం చేశారు. వారి ఆవేదనను విన్న నేతలు తక్షణ సాయంగా కొంత ఆర్థిక సాయం చేసి.. తప్పకుండా ఆదుకుంటామని భరోసా కల్పించారు. దీంతో వారు నేతలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చేప్పుడు ప్రస్తుతం పనిచేస్తున్న 309 పాలిటెక్నిక్ కాంట్రాక్టు లెక్చరర్స్ పోస్టులు మినహాయించి ఇవ్వాలని ఏపీ పాలిటెక్నిక్ కాంట్రాక్ట్ లెక్షరర్స్ అసోసియేషన్ సభ్యులు గ్రీవెన్స్‌లో వేడుకున్నారు. అనారోగ్య సమస్యలతో కారణంగా సీఎంఆర్ఎఫ్ అందించి ఆదు కోవాలని పలువురు అన్ని ఉన్నా తమ పొలం ఆన్ లైన్ లో పెట్టలేదని వాటిని సరిచేయాలని మరికొందరు వేడుకోగా.. గత టీడీపీ ప్రభుత్వంలో మంజూరైన ఇళ్లను వైసీపీ ప్రభుత్వం వచ్చాక రద్దు చేసిందని.. ఇళ్లకోసం కట్టిన డబ్బులు కూడా ఇవ్వలేదని.. దయచేసి తమకు ఇళ్లు మంజూరు చేయాలని పలువురు బాధితులు వేడుకున్నారు. అలాగే కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులు తమ సమస్యలను పరిష్కరించాలని వేడుకున్నారు.


# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

◆ పల్లె పండుగతో ప్రగతి పరుగులు
◆ 4 నెలలకే రూ 4,500 కోట్లతో 30 వేల పనులకు శ్రీకారం
◆ 57 లక్షలతో అభివృద్ధి పనులకు భూమిపూజ
◆ మంత్రి సవిత

పెనుకొండ, మహానాడు:

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతోందని మంత్రి సవిత తెలిపారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పరిగి మండలంలో బీచిగానిపల్లి పంచాయతీ గొల్లపల్లి, బీచిగానిపల్లి, పాత్రగానీపల్లి, వంగలపల్లి గ్రామాల్లో పల్లె పండుగ





కార్యక్రమంలో భాగంగా 57 లక్షల రూపాయలు నిధులతో సీసీ రోడ్డు, కల్వర్టు నిర్మాణానికి మంగళవారం మంత్రి సవిత భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా



చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామాల్లోని మౌలిక వసతుల సమకూరుతాయని చెప్పారు. ఎప్పటికప్పుడు సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. గ్రామాలను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర మంతటా నాలుగు నెలలకే రూ 4,500 కోట్లతో 30 వేల పనులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు.

గత ప్రభుత్వంలా కాకుండా ఎక్కడైతే సమస్య ఉందో ఆ సమస్యను గుర్తించిన వెంటనే ఆ సమస్యకు పరిష్కారం చూపిస్తున్నట్టు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ దశల వారీగా నెరవేరుస్తున్నామన్నారు. మహిళలకు దీపావళి కానుకగా ఉచిత గ్యాస్ సిలిండర్లను అందజేస్తామని మంత్రి సవిత తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా పనిచేస్తోందని, ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం ముందుంటుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏపీజే అబ్దుల్ కలాంకు టీడీపీ నేతల ఘన నివాళి

మంగళగిరి, మహానాడు: దేశ ప్రతిష్ఠతను ఆకాశంలో నిలబెట్టేలా శాస్త్ర, సాంకేతిక రంగాల్లో భారత రక్షణ రంగం బలోపేతానికి విశేష కృషి చేసిన మీసైల్ మ్యాన్, మేధావి, నిరాడంబరుడు, మాజీ రాష్ట్రపతి, భారతరత్న, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా తెలుగు దేశం పార్టీ(టీడీపీ) కేంద్ర కార్యాలయంలో మంగళవారం పలువురు నేతలు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. ప్రపంచం గర్వించదగ్గ గొప్పశాస్త్రవేత్త. యువతకు మార్గదర్శి. జీవితాంతం దేశ






ప్రతిష్ఠ కోసం తపించిన దేశభక్తుడని ప్రశంసించారు. అందరూ కలాంను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆధునిక యుగంలో భారతదేశం ముందుండేలా సరికొత్త ఆవిష్కరణలతో యువత అడుగులు వేసి దేశాభివృద్ధికి పాటుపడాలని ఆకాంక్షించారు.

రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, టీడీపీ సీనియర్ నాయకుడు టీడీ జనార్ధన్, ఎమ్మెల్యే వర్లకుమార్ రాజా, పార్టీ నేతలు టీఎన్టీయూసీ నాయకులు గొట్టుముక్కల రఘురామరాజు, ములక సత్యవాణి, పర్చూరి కృష్ణ, మీడియా కో ఆర్డినేటర్ ధారపనేని నరేంద్రబాబు, తదితర నేతలు పాల్గొని కలాంకు ఘన నివాళులు అర్పించారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
8
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 16, అక్టోబర్ 2024 ||

నవంబర్ 16 నుండి 20 వరకు జరగనున్న కడప అమీన్ పీర్ దర్గా ఉర్సు ఉత్సవాలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని దర్గా పెద్దలు ఆహ్వానించారు. సచివాలయంలో సీఎంను మంగళవారం కలిసి దర్గా ముతావల్లి ఖ్వాజా సయ్యద్ షా ఆరిఫుల్లా హుస్సేనీ ఆహ్వాన పత్రిక అందించారు.







సీఎం చంద్రబాబు నాయుడుకు పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం నియోజవర్గం తరపున రూ.83.84లక్షల చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, తదితరులు.



సీఎం చంద్రబాబు నాయుడుకు రూ. 1 లక్ష చెక్కును అందజేస్తున్న తెలుగునాడు అంగన్వాడీ యూనియన్ ప్రతినిధులు.




సీఎం చంద్రబాబు నాయుడుకు రూ.2.23 లక్షల చెక్కును అందజేస్తున్న పత్తికొండ టీడీపీ పరిశీలకులు కె.సి. హరి.



సీఎం చంద్రబాబు నాయుడుకు రూ. 1 లక్ష చెక్కును అందజేస్తున్న గుడివాడకు చెందిన అక్కినేని నాగేశ్వరరావు కాలేజీ నిర్వాహకులు కే.ఎస్.అప్పారావు తదితరులు.



మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలలో భాగంగా మార్కాపురం మండలంలోని రాయవరం, కోల భీమునిపాడు, పెదనాగులవరం మరియు బోడపాడు గ్రామాల్లో పలు సిమెంటు రోడ్లకు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.



సైబర్ క్రైమ్ (14 c) అంబాసిడర్ గా నటి రష్మిక.. కేంద్ర ప్రభుత్వం నిర్ణయం....

ఇండియన్ సైబర్ క్రైమ్ కో ఆర్డినేషన్ సెంటర్ బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రముఖ నటి రష్మిక మందన్న... సైబర్ భద్రతపై ప్రజల్లో అవగహన పెంచే క్రమంలో కేంద్రం రష్మికని బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించినట్టు సమాచారం



# ఐటిఐ, పాలిటెక్నిక్ చదివిన ప్రతిఒక్కరికీ ఉద్యోగం

- పాఠ్యప్రణాళిక ప్రక్షాళన
- స్కిల్ సెన్సస్ కు ఈ నెలాఖరు గడువు
- మంగళగిరిలో జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కుకు ప్రణాళికలు సిద్ధం చేయండి
- స్కిల్ డెవలప్ మెంట్ సమీక్షలో రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్

**అమరావతి, మహానాడు:** రాష్ట్రంలోని ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాలల్లో విద్య పూర్తి చేసిన ప్రతిఒక్కరికీ ఉద్యోగం లభించే విధంగా పాఠ్యప్రణాళికను ప్రక్షాళన చేయాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో స్కిల్ డెవలప్ మెంట్ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... తమ హయాంలో ఐటిఐ, పాలిటెక్నిక్ చదివిన ప్రతి విద్యార్థికి ఉద్యోగం రావాలన్నది తమ లక్ష్యమని చెప్పారు. రాబోయే అయిదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్న ముఖ్యమంత్రి ఆలోచనా విధానానికి అనుగుణంగా స్కిల్ డెవలప్ మెంట్ విభాగం పనిచేయాలని అన్నారు. స్కిల్ డెవలప్ మెంట్ విభాగం చేపట్టే కార్యక్రమాల్లో అంతిమంగా అవుట్ కమ్స్ రావాలని స్పష్టం చేశారు.

ప్రభుత్వ ప్రాధాన్యాలకు అనుగుణంగా అనంతపురంలో ఆటోమోటివ్, కడప, కర్నూలులో రెన్యువబుల్ ఎనర్జీ, ప్రకాశం జిల్లాలో బయోఫ్యూయల్, గోదావరి జిల్లాల్లో ఆక్వా, పెట్రో కెమికల్స్, ఉత్తరాంధ్రలో ఐటి, ఫార్మా, డిఫెన్స్ రంగాలపై ప్రభుత్వం ఫోకస్ చేస్తోంది. ఆయా ప్రాంతాల్లోని ఐటిఐ, పాలిటెక్నిక్ విద్యార్థులకు సంబంధిత రంగాల్లో విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలని అన్నారు. విదేశాల్లో బ్లూకాలర్ జాబ్స్ కు విపరీతమైన డిమాండ్ ఉందని, డిమాండ్ ఉన్న బ్లూకాలర్ జాబ్స్ ను గుర్తించి విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఒక్క జపాన్ లో 50వేల మంది బ్లూకాలర్, నర్సింగ్ ఉద్యోగులు కావాల్సి ఉందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 29 మోడల్ కెరీర్ సెంటర్లు మంజూరు కాగా, 12 ఇప్పటికే ప్రారంభమయ్యాయని అధికారులు తెలుపగా, మిగిలినవి కూడా సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలని మంత్రి లోకేష్ ఆదేశించారు.

మంగళగిరి నియోజకవర్గంలో కొనసాగుతున్న స్కిల్ సెన్సస్ పురోగతిపై మంత్రి లోకేష్ సమీక్షించారు. ఇప్పటివరకు 63, 966 గృహాల్లోని 1,12,680 మందికి (42%) నైపుణ్యగణన పూర్తయిందని చెప్పారు. నియోజకవర్గంలో నెలాఖరు నాటికి స్కిల్ సెన్సస్ పూర్తిచేయాలని, ఇక్కడ గుర్తించిన లోపాలను సరిదిద్ది రాష్ట్రవ్యాప్తంగా స్కిల్ సెన్సస్ కు శ్రీకారం చుడతామని అన్నారు. స్కిల్ సెన్సస్ డేటాను ఇన్ఫోసిస్ వంటి ప్రఖ్యాత సంస్థలతో ప్రివాలిడేషన్ నిర్వహించాలని సూచించారు. రాష్ట్రంలో కొత్తగా రాబోయే పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా స్కిల్ సెన్సస్ డేటా సిద్ధం చేయాలని చెప్పారు. స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ అధికారులతో రాష్ట్రంలోని ప్రధాన కంపెనీల హెచ్ఆర్‌లతో మాట్లాడి వారి అవసరాలను తెలుసుకోవాలని సూచించారు.

మంగళగిరి నియోజకవర్గంలో జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కు ఏర్పాటుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి లోకేష్ ఆదేశించారు. కర్నాటకలోని ఉడిపిలో ఉన్న జెమ్స్ అండ్ జ్యుయలరీ సెంటర్ ను అధ్యయనం చేశామని, త్వరలో ఆ సంస్థ అధికారులను రాష్ట్రానికి ఆహ్వానించి, వారి సూచనలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. విశాఖపట్నంలో 7 ఎకరాల విస్తీర్ణంలో నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి లోకేష్ కోరారు. స్కిల్ డెవలప్ మెంట్ విభాగం అభివృద్ధి చేస్తున్న నైపుణ్యం పోర్టల్ ను కేంద్ర ప్రభుత్వ జాబ్ పోర్టల్ తో అనుసంధానించే అంశాన్ని పరిశీలించాలని మంత్రి లోకేష్ సూచించారు. ఈ సమావేశంలో స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఎండి గుమ్మల దినేష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ కె.దినేష్ కుమార్, అసిస్టెంట్ మేనేజర్ ఇమ్మని మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నతంగా రాణించేందుకు

# మరో అడుగు!

- నూతన ఆవిష్కరణలవైపు ప్రోత్సహించేలా మంత్రి లోకేష్ చర్యలు
- కుప్పంలోని అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్‌తో కలిసి సామర్థ్యం పెంపునకు కృషి
- రీజనల్ సైన్స్ సెంటర్స్ అభివృద్ధికి తోడ్పాటు

**ఉండవల్లి, మహానాడు:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల డ్రాపౌట్స్‌ను తగ్గించడంతో పాటు రాష్ట్రాన్ని నాలెడ్జ్, ఇన్నోవేటివ్ హబ్‌గా రూపొందించేందుకు విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ వడివడిగా అడుగులు వేస్తున్నారు. ప్రాజెక్టు ఆధారిత, పీర్ టూ పీర్ లెర్నింగ్ విధానాలను దేశమంతటా నెలకొల్పుతున్న అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్‌తో కలిసి రాష్ట్ర విద్యార్థులను నూతన ఆవిష్కరణల వైపు ప్రోత్సహించేందుకు సంకల్పించారు. ఇప్పటికే విజనరీ లీడర్ చంద్రబాబునాయుడు నేతృత్వంలో 1998లో కుప్పంలో 172 ఎకరాల విస్తీర్ణంలో అగస్త్య క్యాంపస్ క్రియేటివిటీ ల్యాబ్ ను అద్భుతంగా సృష్టించారు. ఆ స్ఫూర్తితో రాష్ట్రంలోని రీజనల్ సైన్స్ సెంటర్స్ ను అభివృద్ధి దిశగా తీసుకెళ్లనున్నారు.

ఈ మేరకు ఉండవల్లిలోని నివాసంలో అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ తో సమావేశమయ్యారు. దేశంలో ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులు, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల్లో ఆసక్తి, సృజనాత్మకత, విశ్వాసాన్ని పెంపొందించేందుకు తాము చేపడుతున్న కార్యక్రమాలను ఫౌండేషన్ ప్రతినిధులు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు జీవితంలో ఉన్నతంగా రాణించేలా, వారిలో వివిధ రకాల సామర్థ్యాల పెంపునకు అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్‌తో కలిసి స్టెమ్



ల్యాబ్స్, మొబైల్ స్టెమ్ ల్యాబ్స్, మోటార్ బైక్స్ ల్యాబ్, యంగ్ ఇన్ స్ట్రక్టర్ లీడర్స్, ఉపాధ్యాయులే స్కూల్ వారీగా తక్కువ ఖర్చుతో ఏర్పాటుచేసుకోగలిగే సైన్స్ ల్యాబ్ గురించి మంత్రి నారా లోకేష్ చర్చించారు.

### ప్రపంచంలోనే అతిపెద్ద క్రియేటివిటీ ల్యాబ్

రాష్ట్రంలోని విద్యార్థులకు క్రియేటివ్ లెర్నింగ్, ఇన్నోవేషన్‌కు తాము అనుసరించబోయే విధానాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా సంస్థ ప్రతినిధులు వివరించారు. విద్యార్థుల్లో సైన్స్ నాలెడ్జ్, నాయకత్వ పటిమ, సమస్యలను పరిష్కరించుకునే నైపుణ్యం, ఆత్మవిశ్వాసం, ఆసక్తి, అవగాహన పెంపొందించడమే తమ సంస్థ లక్ష్యమన్నారు.

ఈ సమావేశంలో అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఛైర్మన్ రామ్ జీ రాఘవన్, సభ్యులు ఏ.ఆంజనేయులు, ముకుంద్ జగన్నాథ్, సీఎస్ సురేష్ తో పాటు ఏపీ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఇన్‌ఛార్జ్ ఛైర్మన్ సీఏ పుష్ప, తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌పై కేసు నమోదు

**హైదరాబాద్,మహానాడు:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కేసు నమోదైంది. ఉట్నూర్ పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. మూసీ సుందరీకరణ పేరుతో భారీ దోపిడీకి కుట్ర చేస్తు న్నారంటూ తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ఈ ఆరోపణలపై సీరియస్ అయిన కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం, సుగుణ పోలీసులకు ఫిర్యాదు చేశారు.




మూసీ ప్రాజెక్టులో రూ. 1.50 లక్షల కోట్ల స్కామ్ జరుగుతోందని, ఇందులో రూ. 25వేల కోట్లు ఢిల్లీకి పంపే ప్రయత్నం చేస్తున్నారంటూ కేటీఆర్ ఆరోపించారు. ప్రజా సొమ్మును లూటీ చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి మూసీ సుందరీకరణ ప్రాజెక్టుకు, రూ. 1.50 లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు.

ఈ ఆరోపణలపై కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ నేపథ్యంలోనే.. ఖానాపూర్ నియోజకవర్గం ఉట్నూర్ పీఎస్‌లో పోలీసులకు ఫిర్యాదు చేశారు.

కేటీఆర్ ఆరోపణలకు సంబంధించిన విజువల్స్‌ని పోలీసులకు అందజేశారు. వీటి ఆధారంగా ఉట్నూర్ పోలీసులు కేటీఆర్‌పై కేసు నమోదు చేశారు.తాజా పరిణామాలతో హైడ్రాపై ఆరోపణల వర్షం తగ్గే అవకాశం లేకపోలేదు.



సీఎం చంద్రబాబు నాయుడుకు రూ. 2.30 లక్షల చెక్కును అందజేస్తున్న శ్రీభానోదయ ఇంగ్లీషుమీడియం స్కూలు నిర్వాహకులు ఎం.నాగేశ్వరరావు, ధీరజ్ చౌదరిలు



సీఎం చంద్రబాబు నాయుడుకు రూ.1 లక్ష చెక్కును అందజేస్తున్న సీఏపీఎఫ్ ఎక్స్ సర్వీస్‌మెన్ వెల్ఫేర్ అసోసియేషన్, పీలేరు ప్రతినిధులు.



బి.ఆర్.ఎస్ అధినేత కేసీఆర్‌ని మంగళవారం ఎర్రవెల్లిలోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే వాకిటి సునితా లక్ష్మారెడ్డి



ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని ఈరోజు గుంటూరు తూర్పు నియోజకవర్గం కార్యాలయంలో ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన గుంటూరు తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు మొహమ్మద్ నసీర్



సికింద్రాబాద్ ముత్యాలమ్మ గుడి లోని విగ్రహం ధ్వంసం చేసిన వ్యక్తి .. పట్టుకుని దేహశుద్ధి చేసిన అక్కడి ప్రజలు

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 16, అక్టోబర్ 2024



## 'మట్కా' పవర్ ప్యాక్డ్ పోస్టర్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'మట్కా' రిలీజ్ కు రెడీగా వుంది. వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి నిర్మిస్తున్న ఈ చిత్రానికి కరుణ కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ప్రచార కార్యక్రమాలు కూడా జోరందుకున్నాయి. ఫస్ట్ సింగిల్ లే లే రాజా చార్ట్ బస్టర్ రెస్పాన్స్ తో మ్యూజికల్ ప్రమోషన్స్ స్టార్ట్ అయ్యాయి. నవంబర్ 14న సినిమా గ్రాండ్ గా విడుదల కానుంది. తాజాగా మేకర్స్ 'మట్కా' 30 డేస్ కౌంట్ డౌన్ పోస్టర్ ని రిలీజ్ చేశారు. వరుణ్ తేజ్ సోఫాలో కూర్చుని ఒక చేతిలో గన్, మరో చేతిలో సిగరెట్ తో కనిపించిన పోస్టర్ అదిరిపోయింది. 'వైలెన్స్ విత్ విజన్' అనే క్యాప్షన్ తో ప్రజెంట్ చేసిన ఈ పోస్టర్ లో వరుణ్ తేజ్ వింటేజ్ అవతార్ ఆకట్టుకుంది. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది.





## 18న రివైండ్

సాయి రోనక్, అమృత చౌదరి హీరో హీరోయిన్లు గా క్రాస్ వైర్ క్రియేషన్స్ పై కళ్యాణ్ చక్రవర్తి నిర్మాతగా దర్శకుడిగా వస్తున్న సినిమా రివైండ్. ఆశీర్వాద్ సంగీతం అందించగా, శివ రామ్ చరణ్ సినిమాటోగ్రాఫర్ గా తుషార పాలా ఎడిటర్ గా పనిచేశారు. జబర్దస్త్ నాగి, కేఏ పాల్ రామ్, అభిషేక్ విశ్వకర్మ, ఫన్ బకెట్ రాజేష్, భరత్ ఇతర ముఖ్య పాత్రలు పోషించారు. ఈ సినిమాకి సంబంధించిన టీజర్ మరియు ట్రైలర్ కి ప్రేక్షకుల నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈనెల 18న ఈ సినిమాని సౌత్ ఇండియా మొత్తం లో ప్రేక్షకులు ముందుకు తీసుకొస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మాత మరియు దర్శకుడు కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ : సినిమా మొదలుపెట్టినప్పటి నుంచి సపోర్ట్ చేస్తున్న మీడియాకి కృతజ్ఞతలు. మేము రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ మరియు టీజర్ కి చాలా అద్భుతమైన స్పందన వచ్చింది. ఇటీవలే విడుదల చేసిన ట్రైలర్ కి కూడా చాలా మంచి రెస్పాన్స్ వస్తోంది. అలాగే ఈ సినిమాలోని పాటలు సాఫ్ట్వేర్ వద్దురా, లవ్ ఎట్ ఫస్ట్ సైట్ ముఖ్యంగా లవ్ యు నాన్న సాంగ్ మంచి హైప్ క్రియేట్ చేశాయి. అన్ని పాటలు మిలియన్ వ్యూస్ తో సినిమా పైన అంచనాలు పెంచాయి. కొత్త కాన్సెప్ట్ తో టైం ట్రావెల్ మీద ఈ సినిమాని మీ ముందుకు తీసుకొస్తున్నాం. సినిమా మీద నమ్మకంతో మీడియా షోలు వేయడం జరిగింది. చూసిన డిస్ట్రిబ్యూటర్స్ సినిమా నచ్చి విడుదల చేయడానికి ముందుకు వచ్చారు అన్నారు.





## సాయిధరమ్‌తేజ్ 18 "ఇంట్రూడ్ ఇన్‌టు ది వరల్డ్ ఆఫ్ ఆర్కాడీ" రిలీజ్

మెగా సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్ 'విరూపాక్ష', 'బ్రో' బ్లాక్‌బస్టర్ విజయాల తర్వాత, తన అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ చసాయిధరమ్‌తేజ్18 చేస్తున్నారు. డెబ్యుటెంట్ రోహిత్ కెపి ఈ మూవీకి దర్శకత్వం వహిస్తున్నారు. హనుమాన్ సెన్సేషనల్ పాన్ ఇండియా విజయం తర్వాత నిర్మాతలు కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ పై ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌ను హై బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. సాయి దుర్గ తేజ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ మేకర్స్ "ఇంట్రూడ్ ఇన్‌టు ది వరల్డ్ ఆఫ్ ఆర్కాడీ" అనే ఎక్సయిటింగ్ వీడియోను విడుదల చేసారు.

ఈ వీడియో మూవీ యూనివర్స్‌ని గ్లింప్స్ గా ప్రజెంట్ చేసింది. ఈవిల్ ఫోర్స్ కారణంగా చాలా కాలంగా కష్టాలు ఎదురుకుంటున్న ఓ నేల, తన రక్షకుని రాక కోసం ఎదురుచూస్తుంటుంది, ఫైనల్ గా వారి నిరీక్షణ ముగుస్తుంది. ఈ అద్భుతమైన ప్రపంచాన్ని క్రియేట్ చేయడంలో ప్రొడక్షన్ టీమ్ డెడికేషన్ ని ఈ వీడియో ప్రజెంట్ చేస్తోంది. స్టన్నింగ్ సెట్స్, కాంప్లెక్స్ వెపన్స్ ని తయారు చేయడం, నటీనటులను వారి పాత్రలు కోసం అద్భుతంగా ట్రాన్స్ ఫర్మేషన్ అవ్వడం ఈ వీడియోలో కనిపిస్తోంది. హీరోని బీస్ట్ మోడ్‌లో ప్రజెంట్ చేసిన ఫైనల్ ఫ్రేమ్స్ అదిరిపోయాయి.

## ఘనంగా "ది డీల్" ప్రీ రిలీజ్

ఈశ్వర్ సినిమాతో వెండితెరకు పరిచయమైన హను కోట్ల హీరోగా నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న సినిమా "ది డీల్". ఈ చిత్రాన్ని సిటడెల్ క్రియేషన్స్, డిజిక్వెస్ట్ బ్యానర్స్ పై డాక్టర్ అనితరావు సమర్పణలో హెచ్ పద్మా రమకాంతరావు, రామకృష్ణ కొళివి నిర్మించారు. చందన, ధరణి ప్రియ హీరోయిన్స్ గా నటించారు. "ది డీల్ " సినిమా అక్టోబర్ 18న విడుదల కాబోతుంది. తాజాగా ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్మాత బసిరెడ్డి మాట్లాడుతూ – "ది డీల్ " సినిమాను చూశాను. చాలా బాగుంది. నెక్ట్ సీన్ ఏం జరుగుతుందో అనే క్యూరియాసిటీతో మూవీ మొత్తం ఆకట్టుకుంటుంది. ఈ సినిమా టీమ్ బాగా కష్టపడి పనిచేశారు. ఈ సినిమా విజయం సాధించి హనుకు, ఇతర టీమ్ అందరికీ మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటున్నా అన్నారు. హీరో, దర్శకుడు హను కోట్ల మాట్లాడుతూ –మమ్మల్ని బ్లెస్ చేసేందుకు వచ్చిన బసి రెడ్డి గారికి, మిర్యాల రవీందర్ రెడ్డి గారికి థ్యాంక్స్. హీరో, దర్శకుడు కావాలనేది నా కల. ఆ కలను నెరవేర్చుకునే క్రమంలో "ది డీల్ " సినిమా రూపొందించి నటించాను. నేను ఈశ్వర్ సినిమాలో నటించాక మళ్లీ ఫ్రెండ్ క్యారెక్టర్స్ కోసమే అడిగారు. అయితే హీరో కావాలనే నా కల కోసమే ప్రయత్నించాను. మన జీవితం చిన్నది. అనుకున్నవి సాధించుకోవాలి. నాటకరంగంలో అనుభవం తెచ్చుకున్నాను. ఈటీవీ మాయాబజార్ సీరియల్ 150 ఎపిసోడ్స్ చేశాను. రిలయన్స్ కోసం, ఇతర ప్రముఖ కంపెనీలు, రేడియో కోసం ప్రోగ్రామ్స్ చేశాను. "ది డీల్ " సినిమాతో దర్శకుడిగా, హీరోగా మీ ముందుకు వస్తున్నాను. మంచి థ్రిల్లర్ మూవీ ఇది. ఈ సినిమాకు పార్ట్ 2 కూడా ఉంటుంది. "ది డీల్ " సినిమాను మీరు సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నా అన్నారు.








## నవంబర్1న 'ఉగ్రావతారం' అందరినీ ఆకట్టుకుటుంది...

### - ప్రియాంక ఉపేంద్ర

ఎస్‌జీఎస్ క్రియేషన్స్ బ్యానర్ మీద ప్రియాంక ఉపేంద్ర సమర్పణలో ఎస్.జి. సతీష్ నిర్మాతగా గురుమూర్తి దర్శకత్వంలో రాబోతోన్న చిత్రం 'ఉగ్రావతారం'. ఈ చిత్రంలో ప్రియాంక ఉపేంద్ర లీడ్ రోల్‌లో నటించారు. సుమన్, నటరాజ్ పేరి, అజయ్, పవిత్రా లోకేష్, సాయి ధీనా, సుధి కాక్రోచ్, లక్ష్య శెట్టి వంటి వారు ముఖ్య పాత్రలు పోషించారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన సాంగ్, ట్రైలర్‌ను లాంచ్ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వక్ సేన్ తండ్రి కరాటే రాజు, నటుడు సత్య ప్రకాష్, నిర్మాత రాజ్ కందుకూరి సందడి చేశారు. కరాటే రాజు, సత్య ప్రకాష్ చేతుల మీదుగా పాటను విడుదల చేయించారు. అనంతరం రాజ్ కందుకూరి ట్రైలర్‌ను లాంచ్ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో... ప్రియాంక ఉపేంద్ర మాట్లాడుతూ..లి 'నాకు హైద్రాబాద్‌తో ఎంతో అనుబంధం ఉంది. ఉపేంద్రని ఫస్ట్ టైం ఇక్కడే కలిశాను. హైద్రాబాద్ నాకు చాలా లక్కీ సిటీ. నా కెరీర్‌లో ఇదే ఫస్ట్ యాక్షన్ ఫిల్మ్. గురుమూర్తి వల్లే ఈ మూవీని చేశాను. నేను ఈ పాత్రకు సెట్ అవుతాను అని ఆయనే నమ్మారు. కెమెరామెన్ నందకుమార్ అందరినీ బాగా చూపించారు. నటరాజ్ అద్భుతంగా నటించాడు. రాజు తెలుగులో మంచి పాటలు, మాటలు ఇచ్చారు. కృష్ణ బస్రూర్ మంచి మ్యూజిక్ ఇచ్చారు. నవంబర్ 1న మా చిత్రం రాబోతోంది. నా మొదటి పాన్ ఇండియన్ మూవీని అందరూ చూడండి' అని అన్నారు.

## అక్టోబర్ 31న 'బఘీర'

ఉగ్రమ్ ఫేమ్ రోరింగ్ స్టార్ శ్రీమురళి ఎక్సయిటింగ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'బఘీర'తో అలరించబోతున్నారు. ఉగ్రమ్, కెజిఎఫ్, సలార్ వంటి బ్లాక్ బస్టర్ చిత్రాలను అందించిన దర్శకుడు ప్రశాంత్ నీల్ ఈ చిత్రానికి కథ అందించారు. డాక్టర్ సూరి దర్శకత్వం వహిస్తున్నారు. కెజిఎఫ్ 1, కాంతార, సలార్ వంటి సినిమా మైల్ స్టోన్ మూవీస్ అందించిన ప్రముఖ హెూంబలే ఫిలింస్ బ్యానర్‌పై విజయ్ కిరగందూర్ నిర్మించిన ఈ చిత్రం గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ని అందించనుంది. బఘీరలో రుక్మిణి వసంత్, ప్రకాష్ రాజ్, రంగాయణ రఘు, అచ్యుత్ కుమార్, గరుడ రామ్ వంటి ప్రతిభావంతులైన నటీనటులు ముఖ్యమైన పాత్రలు పోషిస్తున్నారు. టాప్ టెక్నీషియన్స్ ఈ సినిమాకి పని చేస్తున్నారు. ఎజె శెట్టి డీవోపీ కాగా, బి అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందిస్తున్నారు. ప్రణవ్ శ్రీ ప్రసాద్ ఎడిటర్, రవి సంతేహక్లు ఆర్ట్ డైరెక్టర్. థ్రిల్లింగ్ యాక్షన్, ఆకట్టుకునే పెర్ఫార్మెన్స్, అద్భుతమైన విజువల్స్‌ని బ్లెండ్ చేసిన ఈ మూవీ కన్నడ సినిమాలో ఒక ల్యాండ్‌మార్క్ అవుతుందని ప్రామిస్ చేస్తోంది.



Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144

డిజిటల్ న్యూస్ పేపర్

బుధవారం 16, అక్టోబర్ 2024

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

## డిజిటల్ మీడియాలో ..

# జయహో "మహానాడు"

# 2,03,132

## ఈ-పేపర్ పాఠకులకు సగర్వంగా సవినయంగా సెల్యూట్



మార్చి 1న ప్రారంభమైన మన
మహానాడు ప్రస్థానంలో కలిసి నడుస్తున్న
మా అభిమాన పాఠకుల
అనుబంధానికి వందనం





సీనియర్ జర్నలిస్ట్
మార్తి సుబ్రమణ్యం
సంపాదక సారధ్యంలో





బోడెపూడి సుబ్బారావు (BSR)
సారధ్యంలో

